## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِىْ عُمْرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّىْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 18

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

03 మే 2018, 16 షహబాన్ 1439 హి.ఖ, 03 హిజ్రత్ 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا
كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا رَزَقْنٰكُمْ
وَاشْكُرُوْا لِلّٰهِ اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ

" ఓ విశ్వాసులారా! మేము మీకు ప్రసాదించిన అహార పదార్థముల నుండి శ్రేష్టమైన వాటినే తినుడు. మీరు అల్లాహ్‌నే ఆరాధించు వారే అయినచో అతనికి కృతజ్ఞతలు తెలుపుడు. " **(బఖ్రహ్ :173)**

**దేవుడు నన్ను ఉద్దేశించి ఇలా తెలిపెను. నీవు మరియు నీ గృహ నలు గోడల మధ్యలో ఉండు వారు, మరియు సంపూర్ణ విధేయతతో, అనుసరణతో, స్వచ్ఛమైన నిష్టాపరతతో నీకు అంకితమైపోవు వారందరు ప్లేగ్‌వ్యాది నుండి రక్షించబడుదురు.**

**అనుకూలత దృష్ట్యా, ప్రతికూలత దృష్ట్యా ఈ జమాఅత్‌కు దేవుని సహాయ సహకారములు గలవని, సాటి లేని విధముగా ఒక ప్రత్యేక కరుణా ద్వారా వారిని రక్షించినాడని చివరికి ఫలితము పొందిన వారు ఆశ్చర్యముతో అంగీకరించెదరు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మనకు ఎలాంటి కష్టము ఎదురు కాదు కాని అల్లాహ్ తాలా మనకోసం వ్రాసి పెట్టినది తప్ప. అతడే మన సహాయకుడు, అతడే మన ఆరాధ్యుడు. కావున విశ్వాసులు అతనిపైనే పూర్తి నమ్మకంను పెంచుకోవాలి.

కృతజ్ఞత స్థానమిది. ఆంగ్లేయ ప్రభుత్వం దేవుని భక్తులపై దయచూపుతూ ప్లేగ్ వ్యాది నుండి కాపాడుటకు మరొకసారి టీకాల కార్యక్రమములను చేపట్టినది. దేవుని దాసుల ఉజ్వల భవిష్యత్తు కోసం కొన్ని లక్షల రూపాయలను ఖర్చు చేయుటకు సముఖతను చూపింది. వాస్తవానికి ఇంత గొప్ప ఘనకార్యమును తలపెట్టిన ఈ ప్రభుత్వంను వివేకవంతులైన ప్రజానికం కృతజ్ఞతలతో ఆహ్వానించాలి. టీకాలను గూర్చి చెడు అభిప్రాయమును కల్గినవారంత మూర్ఖులు, తమ ప్రాణ శత్రువులు మరొకరు ఉండరు. ఎందుకనగా ఎన్నో సార్లు ఎదురైనా అనుభవంతో తెలుపునదేమనగాఈ ప్రభుత్వం అతి భయంకరమైన చికిత్సలు చేయించుటకు తొందరగా ముందుకు రాదు. ఎన్నో సార్లు ఆలోచించిన తరువాత ఇలాంటి విషయాలలో ఒక ముందుస్తు చర్యగా ప్రయోజనమును చేకూర్చు దానినే ఆచరిస్తుంది. ఎంతో ఉత్తమమైన ప్రయోజనమును చేకూర్చడం కోసం ఈ ప్రభుత్వం లక్షలకొద్ది రూపాయాలను ఖర్చు చేస్తుంది, చేసింది. ఇది చాలా గొప్ప విషయం. మానవ ఆలోచనలకు దూరమైనది. వాస్తవానికి ఈ ప్రభుత్వం చేపట్టిన సమస్యాత్మక కార్యము, ప్రత్యేక శ్రద్దవలన దానికి ఏ ప్రయోజనమైనా చేకూరునా?. ఇలాంటి ప్రభుత్వంను కొనియాడాలి. అనుమానించుటలో ఈ స్థాయికి చేరిన ప్రజానికం చాలా దురదృష్టవంతులు. నేటి వరకు ఈ ప్రపంచములో ఈ ప్రభత్వం చేపట్టిన ముందస్తు జాగ్రత చర్యలకై తీసుకున్న ఉపాయాలలో టీకాలు చేయించాలనే ఉపాయం కూడ ఉన్నతమైనదనుటలో ఎలాంటి సందేహం లేదు. ఈ ఉపాయం ప్రయోజనాన్ని చేకూర్చిందనే విషయాన్ని ఎవరు తిరస్కరించలేరు. ప్రజాశేయస్సు కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అనుసరిస్తూ, ప్రజల ప్రాణాల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధను దూరం చేయవలసిన బాధ్యత ప్రజానికంపై గలదు. కాని మేము ఎంతో వినయముగా ఈ ఉపకార ప్రభుత్వానికి చేయు విన్నపమేనగా!, ఒకవేళ ఆకాశ అడ్డంకులు లేనిచో ప్రజానికంలో అందరి కన్న ముందు మేమే టీకాలు వేయించుకునే వారము. ఆ ఆకాశ అడ్డంకి ఏమిటనగా, నేటి కాలంలో మానవులందరికి ఒక ఆకాశ కరుణా ప్రపూర్ణ చిహ్నేమును చూపించాలని అల్లాహ్ ఆశిస్తున్నాడు. కావున అతడే నన్ను ఉద్దేశించి ఇలా తెలిపెను. నీవు మరియు నీ గృహ నలు గోడల మధ్యలో ఉండు వారు, మరియు సంపూర్ణ విధేయతతో, అనుసరణతో, స్వచ్ఛమైన నిష్టాపరతతో నీకు అంకితమైపోవు వారందరు ప్లేగ్‌వ్యాది నుండి రక్షించబడుదురు. ఈ చివరి కాలంలో దేవుని ఈ చిహ్నేము ప్రదర్శితమగును. ఫలితముగా అతడు జాతులను వేరుచేసి చూపదలచెను. కాని పరిపూర్ణ స్థాయిలో విధేయత చూపని వారు మీలోని వారు కాదు. వారికోసం నీవు బాధ పడకుము. ఇది దైవాజ్ఞ. ఈ కారణం చేత మా కోసం, మా గృహ నాలుగు గోడల మధ్య ఉన్నవారి కోసం ఈ టీకాలు అవసరం లేదు. ఎందుకనగా నేను ఇప్పుడే ప్రస్తావించినట్లుగా నేటి నుండి చాలా కాలం క్రితం భూమ్యాకాశములకు అధిపతి అయినా ఆ అల్లాహ్, అతని విజ్ఞానం, అవగాహనల నుండి ఏ వస్తువు గోప్యతలేదు. అన్ని రకాల వ్యతిరేకతలను విడనాడి,పూర్తి స్వచ్ఛతతో, వినమ్రత, విధేయతలతో బైఅత్ పరంపరలో చేరి, దేవుని ఆదేశాలు మరియు అతని అవతారుని ఎదుట ఎలాంటి గర్వమును, హద్దులు దాటుటను, పొగరును, నిర్లక్ష్యమును, స్వార్థము, స్వప్రయోజనము చూపకుండా కేవలం బోధనలనుసారం ఆచరించు నిబంధనను పాటిస్తూ మీ ఇంటి నాలుగు గోడల మధ్యఉన్న వారందరిని ప్లేగ్ వ్యాధి వలన సంభవించు మరణం నుండి కాపాడెదనని అల్లాహ్ తాలా నాపై సువార్తవాణిని అవతరింపజేసెను. మరల అతడు నన్ను ఉద్దేశించి ఈ విధముగా తెలిపెను. సాధారణముగా ప్రజలు కుక్కల వలే మరణించునట్టి, భయభ్రాంతులతో పిచ్చివారగునట్టి భయంకర వినాశనమును సృష్టించు ప్లేగ్ వ్యాది ఖాదియాన్‌లో వ్యాపించదు. సహజముగా ఈ జమాఅత్‌లో ఉన్నటువంటి అహ్మదీయులందరు వారు ఎంతమంది అయినా ఉన్నను. వ్యతిరేకులకు భిన్నముగా ప్లేగ్ వ్యాది నుండి సురక్షితముగా ఉండెదరు. కాని తమ వాగ్దానములను నెరవర్చేటకు పూర్తిగా ప్రయత్నించని వారు, మరేదేని విషయం రహస్యమయముగా ఉన్నవారు , వారిని గూర్చి అల్లాహ్‌కు తెలిసినందున అలాంటివారిపై కూడ ప్లేగ్ వ్యాది తన ప్రభావంను చూపవచ్చును. అనుకూలత దృష్ట్యా, ప్రతికూలత దృష్ట్యా ఈ జమాఅత్‌కు దేవుని సహాయ సహకారములు గలవని, సాటి లేని విధముగా ఒక ప్రత్యేక కరుణా ద్వారా వారిని రక్షించినాడని చివరికి ఫలితము పొందిన వారు ఆశ్చర్యముతో అంగీకరించెదరు. ఈ విషయమును తెలుసుకున్న కొందరు మూర్ఖుల మతి పోవును, మరి కొందరు నవ్వుకొందురు, మరి కొందరు నన్ను పిచ్చివానిగా చూసేదరు. ఎలాంటి టీకాలు వేయుంచుకోకున్నా కూడ తన కరుణతో వారిని కాపాడే ఇలాంటి దేవుడు నిజానికి ఉన్నాడా? అని మరి కొందరు ఆశ్చర్యపోవుదురు. వారందరికి నేనిచ్చు సమాధానమేమనగా, నిస్సందేహముగా ఇలాంటి దేవుడు ఒకడు ఉన్నాడు. ఒకవేళ అతడు అట్టి స్వభావంను కల్గి లేకున్నచో అతనిని విశ్వసించువారు సజీవంగానే మరణించెదరు. అతడు విచిత్ర దేవుడు. అతని పవిత్ర శక్తులన్ని కూడ విచిత్రతను కల్గి ఉన్నవి. ఒకవైపు అజ్ఞాన వ్యతిరేకులను తమ మిత్రులపై కుక్కల వలే ఎగదోయును, మరోవైపు వారికి సేవలు చేయుమని దైవ దూతలను ఆదేశించును. ఎప్పుడైనా ప్రపంచముపై అతడు ఇలా ఆగ్రహించినచో, అతని ఉక్రోషం దౌర్జన్యులపై పడినచో అతని కన్నులు అతని ప్రియమైన వారిని రక్షించుకొనును. ఒకవేళ అలా జరుగనిచో సత్యవంతుల ప్రపంచం చిన్నా భిన్నమైపోయేది.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 1).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# ఈదుల్ ఫితర్ ప్రసంగము

నేడు పర్వదినం, ఆనందమయం. అల్లాహ్ తాలా మానవుని స్వభావాన్ని దృష్టియందుంచుకొని పర్వదినం జరుపుకొనుటకు ఒక రోజును నిశ్చయించినందున మనము అల్లాహ్ తాలా ఆదేశానుసారం సంతోషముతో పండుగను జరుపుకుంటాము. తమ బంధుమిత్రులతో కలసి ఆనందమయ వాతవరణంలో పండుగ జరుపుకోవాలని మానవుని స్వభావం కోరుకుంటుంది. అందరు కలసి మెలసి ఆనందాన్ని వ్యక్తపర్చుకునే సందర్భము కోసం అధికులు ఎదురు చూస్తుంటారు. ప్రపంచములో ఇతర జాతుల వారు కూడ తమ సంతోషమును వ్యక్తపర్చుకొనుటకు కొన్ని రోజులను నిర్ణయించుకున్నారు. కాని ఇస్లాంలో పర్వదినం జరుపుకొనుటకు ఏర్పడే సామూహికత వారు సంతోషంతో జరుపుకునే పర్వదినాలలో మనక కనిపించదు.

మనము ముసల్మానులమైనందున అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చడమే గాకుండా అతని భక్తుల హక్కులను కూడ నెరవేర్చవలెను. తన దాసులపై బహిర్గతము చేయు దేవుని సౌందర్యము, ఉపకార విశిష్టతల వలన మనము అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయుటకు మనము అతని దాసుల పట్ల కూడ సౌందర్యవంతముగా, ఉపకారకులుగా వ్యవహరించాలి.

ఎక్కడైతే ఆరాధనలతో పాటు దేవుని దాసుని హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నించెదమో, అక్కడ తమ సోదరులతో అప్యాయత అనురాగాలతో వ్యవహరిస్తూ, ప్రేమ శాంతి సందేశాలను నలువైపుల వ్యాపింపజేయుటకు, సమాజంలో కూడ ప్రేమానురాగాలతో జీవనం కొనసాగిస్తూ, ఒకరు మరొకరి హక్కును చెల్లిస్తూ పర్వదినము యొక్క వాస్తవ సంతోషమును పొందువారలము కావలెను.

"దేవుడు మీ నుండి ఏమి కోరుకుంటున్నాడు?. కేవలం మీరు మానవజాతి పట్ల న్యాయముగా వ్యవహరించుము, అంతకు మించి మీకు ఎలాంటి ఉపకారం చేయనివారికి కూడ మీరు ఉపకారం చేయుము. మరొక అడుగు ముందుకు వేస్తూ మీరు దేవుని ప్రాణుల పట్ల వారి రక్తసంబంధీకుల వలే సానుభూతిని చూపించుము.'

అందుకే సాధ్యమైనంత వరకు వాటిని అనగా దాసుల హక్కులను చాలా పరిరక్షించాలి, కాపాడాలి. పొరపాటున కూడ ఇతరుల హక్కులను హరించువారిగా మానవుడు మారకూడదు. కావున అల్లాహ్ తాలా యొక్క ప్రాణుల హక్కులను కూడ పూర్తి స్థాయిలో చెల్లించాలనే నిబంధన విశ్వాసులకు గలదు. ప్రత్యేకించి వారికి అతి సమీపంలో ఉన్న వారి హక్కులను చెల్లించాలి. ఎందుకనగా అల్లాహ్ తాలా వారిని బాధ్యులను చేసెను. కేవలం ఆర్థిక హక్కులనే చెల్లించడం కాదు, మనోభావాల హక్కులను కూడ చెల్లించాలి.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 26 జూన్ 2017 ( 26 ఎహ్సాన్ 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా ఈదుల్ ఫితర్.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు పర్వదినం, ఆనందమయం. అల్లాహ్ తాలా మానవుని స్వభావాన్ని దృష్టియందుంచుకొని పర్వదినం జరుపుకొనుటకు ఒక రోజును నిశ్చయించినందున మనము అల్లాహ్ తాలా ఆదేశానుసారం సంతోషముతో పండుగను జరుపుకుంటాము. తమ బంధుమిత్రులతో కలసి ఆనందమయ వాతవరణంలో పండుగ జరుపుకోవాలని మానవుని స్వభావం కోరుకుంటుంది. అందరు కలసి మెలసి ఆనందాన్ని వ్యక్తపర్చుకునే సందర్భము కోసం అధికులు ఎదురు చూస్తుంటారు. ప్రపంచములో ఇతర జాతుల వారు కూడ తమ సంతోషమును వ్యక్తపర్చుకొనుటకు కొన్ని రోజులను నిర్ణయించుకున్నారు. కాని ఇస్లాంలో పర్వదినం జరుపుకొనుటకు ఏర్పడే సామూహికత వారు సంతోషంతో జరుపుకునే పర్వదినాలలో మనక కనిపించదు.

అదే విధముగా ఇస్లామీయ పండుగలలో, సంతోషకర దినములలో ఉన్న వ్యత్యాసం ఏమనగా ఆ రోజు పండుగ ప్రసంగం ఉంటుంది. పండుగ నమాజ్ కూడ ఉంటుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు పర్వదిన ప్రసంగమును వినిపించి ఇలా తెల్పిరి. ప్రజలు పర్వదినమును జరుపుకొను ఆనంద సందర్భములో దేవునిని కొలుచుచు అతనిని ఆరాధించుటకు ఏకం కావలెను. అల్లాహ్ తాలా మానవునికి రెండు బాధ్యతలు అప్పగించెను. ఆ రెండు బాధ్యతలు ఏమిటి? ఒకటి దేవుని హక్కులను నెరవేర్చడం, మరొకటి దేవుని దాసుల హక్కులను నెరవేర్చడం. అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చడం కోసం మనము సాధారణముగా ప్రతిరోజు 5 పర్యాయములు నమాజ్‌లు సల్పుటకు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతుంటాము. కాని పండుగ రోజు మనము మన ఆనందమును వ్యక్తపర్చడం కోసం 6 పర్యాయములు నమాజ్‌లను సల్పవలసి ఉంటుంది. ఆటపాటలు లేకుండా ఆరాధనలకు ప్రత్యేకం చేసే పండుగ ఇదేమి పండుగ అని ఒక ప్రాపంచీకులు ప్రశ్నిస్తుంటారు. కాని ఒక విశ్వాసి మాత్రం అల్లాహ్‌తాలాను ఆరాధించడంలోనే, అతనికి కృతజ్ఞతలు తెలియజేయడంలోనే అసలైన సంతోషం ఉన్నదని భావిస్తాడు. అతడు మనకు ఈ సంతోషకరమైన క్షణాలను అనుగ్రహించినందున మనము అతనికి కృతజ్ఞతలు తెలుపాలని ఆలోచిస్తాడు. అదే విధముగా అతని దాసుల హక్కులను నెరవేర్చాలని చూస్తాడు. తమ సంతోషమును తమ బంధువు మిత్రులతో కలపి జరుపుకోవాలని చూస్తుంటాడు.

ఆ రోజు మనపై ఆరు నమాజ్‌లు విధించబడుతాయి. నమాజ్‌లతో పాటు సూరహ్ ఫాతిహాను కూడ మనము అధికముగా పఠిస్తాము. సూరహ్ ఫాతిహ్ నమాజ్‌లోని ప్రతి రకాత్‌లో తప్పనిసరిగా పఠించాల్సి ఉంటుంది. సూరహ్ ఫాతిహాలో మనము అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ అని పఠించినప్పుడు, వీటి ద్వారా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నప్పుడు అది అల్లాహ్‌ను స్తోత్రించడమనబడును. అతని కీర్తిని, వైభమును కొనియాడినట్లగును. సాధారణ రోజులలో మనము ఫరజ్ మరియు సున్నత్ నమాజ్‌లలో 32 సార్లు సూరహ్ ఫాతిహ్ అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్‌ను పఠించడం జరుగుతుంది. అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపడం జరుగుతుంది. కాని పండగ రోజు 34 సార్లు అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్‌ను పఠిస్తూ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుంది. నవాఫిల్ సల్పేవారు ఇంకా అధికముగా పఠిస్తుంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " అల్ హమ్ద్

**(8వ పేజిలో చదువుము. )**

# జుమా ప్రసంగము

హ(జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ హరమ్ అమరులైనప్పుడు ఆ౦ హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీ కోరిక ఏమిటి? నేను దానిని తీర్చెదనని అల్లాహ్ తాలా వారిని అడిగెను. వారిట్లు సమాధానం ఇచ్చిరి. ఓ అల్లాహ్! నా కోరిక ఏమనగా! మరల బ్రతికి ప్రపంచమునకు వెళ్ళి మరల నీ మార్గము నందు అమరుడను కావాలని ఆశించుచున్నాను. అందుకు అల్లాహ్ ఇట్లనెను. ఇది సాధ్యము కాదు. ఎందుకనగా మరణించిన వారు మరల ప్రపంచమునకు వెళ్ళరు. కావున ఇది కాకుండా మరేమి కావాలో తెల్పుమనెను. ఈ ఘటనతో వారి త్యాగ ప్రామాణికము తెలియును.

ఎక్కడైతే మనము ఆ౦ హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణా మరియు దుఆల ఆమోదితం వలన ఫలములలో శుభములు చేకూరిన సంఘటనను చూసితిమో అక్కడ ఋణమును చెల్లించుటకు అనుచరులు తపన పడడంను కూడ చూసాము. ఈ స్ఫూర్తియే ఒక స్వచ్ఛమైన విశ్వాసుని ప్రత్యేకత కావలెను. కొన్ని సార్లు మన సమాజంలో కూడ అహ్మదీయులు అనబడుచూ ఈ విషయాలపై ఎలాంటి తపనను చూపరు. ఋణము చెల్లించు విషయములో కాలయాపణ చేస్తుంటారు. సంవత్సరాలు గడిచిపోతాయి. వ్యాజ్యములు నడుస్తుంటాయి. కావున మనము కూడ ఈ విషయాలను దృష్టియందుంచుకోవాలి.

ఆ౦ హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. ఒక విశ్వాసి ధనము వీడినచో అది అతనికి కుటుంబ సభ్యులకు లభించును. కాని ఆస్థిపాస్తులున్నను ఋణము చెల్లించుటకు సరిపోనిచో, పూర్తి ఋణము చెల్లించబడును. నిరాధార సంతానమును వీడినచో, అతని ఋణము చెల్లించుట మరియు అతని సంతానమును పోషించు బాధ్యత తీసుకోబడును. అనగా ప్రభుత్వం తీసుకొనును. అధికారులు చేయుదురు. అనాథలను పోషించుట, వారి అవసరాలను తీర్చుట గురించి ఇస్లాంలో గొప్పగా బోధించబడెను. అందుకే ఇది ప్రభుత్వ బాధ్యత అని హుజూర్ (స) తెల్పిరి.

అల్లాహ్ తాలా ఆయా అనుచరుల స్థాయిని పెంచుగాకా! వారి పుణ్యములను కొనసాగించు అనుగ్రహము అల్లాహ్ తాలా మనకు కల్గించుగాకా!

ఈ సంక్షిప్త జుమా ప్రసంగం తరువాత నేను ఇప్పుడు వినమ్ర సద్గుణములు గల ఇద్దరు కీ॥శే॥ వారిని గూర్చి మీకు తెలియపర్చెదను. వారిలో ఒకరు సీరియాకు చెందిన గౌ॥ బిలాల్ అదల్బి గారు. కొద్ది రోజుల క్రితం వీరు కారు దుర్ఘటనలో తీవ్ర గాయాల పాలై మార్చి 17, 2018వ తేదీన రాత్రి ఒకటిన్నరకు గుండెనొప్పితో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

రెండవ జనాజ సలీమా మీర్ గారిది. వీరు సదర్ లజ్న ఇమాఇల్లాహ్ కరాచిగా బాధ్యతలు చేపట్టుచుండిరి. అబ్దుల్ ఖదీర్ దార్ గారి సతీమణి. వీరు కూడ మార్చి 17 2018వ తేదీన 90 సం॥ వయస్సులో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తండ్రి మీర్ ఇలాహి బక్ష్ గారు అనుచరులు. గుజ్‌రాత్‌కు చెందిన షేఖ్‌పూర జిల్లాకు చెందిన వారు. మీర్ ఇలాహి బక్ష్ గారు1904వ సం॥లో బైఅత్ చేసిరి.

యువతులు అర్ధరాత్రి వరకు పంక్షలలో ఉండటను వీరు ఇష్టపడేవారు కాదు. కళాశాల సమయంలో కూడ మా తోటి మిత్రుల ఇళ్ళలో ఏదేని కార్యక్రమము ఉన్నచో తోడుగా వచ్చేవారు.

నేడు కొందరు కొందరు యువతులు అర్ధరాత్రి వరకు కార్యక్రమాలలో పాల్గొనడంను, రాత్రి బస చేయడాలను గూర్చి ప్రశ్నిస్తుంటారు. ఇది పూర్తిగా తప్పుడు పద్ధతి. మన పిల్లలు ఈ అలవాట్ల నుండి దూరముగా ఉండాలి.

అల్లాహ్ తాలా వారి స్థాయిని అంతస్తులను పెంచుగాకా! వారి పిల్లలు, వారి కుమార్తేలు కూడ వారి పుణ్యములను కొనసాగించువారగుదురు గాకా!.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 30 మార్చి 2018 ( 30 అమాన్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఆ౦ హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక అనుచరులు హ(జ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఉండేవారు. వీరు హ(జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ హరమ్ కుమారులు. హ(జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ హరమ్ అనుచరుడిని గూర్చి నేను గత జుమా ప్రసంగంలోనే ప్రస్తావించాను. వారు అమరులైనప్పుడు ఆ౦ హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీ కోరిక ఏమిటి? నేను దానిని తీర్చెదనని అల్లాహ్ తాలా వారిని అడిగెను. వారిట్లు సమాధానం ఇచ్చిరి. ఓ అల్లాహ్! నా కోరిక ఏమనగా! మరల బ్రతికి ప్రపంచమునకు వెళ్ళి మరల నీ మార్గము నందు అమరుడను కావాలని ఆశించుచున్నాను. అందుకు అల్లాహ్ ఇట్లనెను. ఇది సాధ్యము కాదు. ఎందుకనగా మరణించిన వారు మరల ప్రపంచమునకు వెళ్ళరు. ( సునన్ తిర్మిజి, అబువాబ్ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్ బాబ్ వమిన్ సూరహ్ ఆలే ఇమ్రాన్: 3010) కావున ఇది కాకుండా మరేమి కావాలో తెల్పుమనెను. ఈ ఘటనతో వారి త్యాగ ప్రామాణికము తెలియును. అల్లాహ్ తాలా వారితో అసాధారణ రీతిలో వ్యవహరించిన తీరు స్పష్టమగును.

హ(జ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఎంతో ప్రఖ్యాత గాచిన అనుచరుని కుమారులు. వీరు బాల్యంలోనే బైఅత్-ఏ- ఉక్బా సానియా సమయంలో బైఅత్ చేసిరి. (అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 492, జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ హరమ్ (ర) ప్రచురణ దారుల్ ల్మియతు బెహ్‌రూత్ 1996)

హ(జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ హరమ్ సంఘటనలో మరో ప్రస్తావన కూడ వచ్చెను. తోటలోని ఫలములను విక్రయించి నేను యూదుని వద్ద తీసుకున్న ఋణమును తీర్చమని వారి కుమారున్ని ఆదేశించి ఉంటిరి.

(సహి బుఖారి కితాబుల్ జనాయిజ్ బాబ్ హల్ యక్రుజుల్ మయ్యత్ మినల్ కబ్రి, వల్ లహదిల్ అలతు హదీస్ 1351)

ఉల్లేఖనాల ప్రకారం వారు ఆ ఋణమును తీర్చివేసిరి. ఇవియే గాకుండా ఆ కాలంలో కూడ తోటలు, ఫలముల బదులు ఋణము తీసుకునే ఆచారము ఉండేది. తమ అవసరాలను తీర్చుకొనుటకు హ(జ్రత్ జాబిర్ కూడ ఋణము తీసుకునే వారు. ఈ సంఘటనను గూర్చిన వివరణ ఇలా గలదు. ఋణము తిరిగి ఇచ్చివేయు సమయంలో యూదునితో ఈ సంవత్సరము ఫలములు తక్కువగా వచ్చాయి. లేదా వారికి తక్కువ వచ్చినట్లు కనిపించి ఉండవచ్చు. కావున ఋణము చెల్లించుటకు మరికొంత సమయం కావాలని కోరిరి. అనగా కొంత నగదు ఈ సంవత్సరం తీసుకో, మిగిలిన నగదును రాబోవు సంవత్సరము తీసుకొనుమని వ్యవధిని అడిగెను. కాని ఆ యూదుడు ఎలాంటి వ్యవధి ఇచ్చుటకు సిద్ధముగా లేకుండెను. ఆ సమస్య వలన హ(జ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఆ౦ హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో చేరుకునిరి. లేదా ఆ౦ హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు

ఈ విషయం ఇతరుల ద్వారా తెలసి ఉండవచ్చును. అందుకై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యూదున్ని వ్యవధి ఇవ్వమని కోరగా అతడు నిరాకరించెను. ఆ తరువాత ఆ అనుచరుని ఋణమును ఏవిధముగా తీర్చుటకు కనికరమును చూపిరి. ఏమని దుఆ చేసిరి. ఏ విధముగా అల్లాహ్ తాలా వారిని అనుగ్రహించెను. ఈ విషయాలన్ని తెలుసుకొనుటకు ఇక్కడ ఈ కథనము మనకు లభిస్తుంది. ఇక్కడ మరొక విషయమును కూడ తెలియజేయదలిచాను. అదేమిటనగా, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ అనగా హజ్రత్ జాబిర్ (ర) తండ్రి వారి ఋణమును తీర్చు విషయంలో తన కుమారునికి చేసిన ఉపదేశమును గూర్చి కొందరు అనుచరులు ఈ విధమైన కథనాన్ని వినిపించినారు. ఏది ఏమైనప్పటికి మొత్తానికి ఫలముల దిగుబడి తక్కువగా వచ్చినది. ఋణమును తీర్చు కష్టతరముగా మారినది. నేను ముందు తెల్పినట్లుగా ఈ సంఘటన గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగానే యూదునితో కొంత గడువు అడుగుదామని వచ్చిరి. కాని బుఖారి షరీఫ్‌లో మరొక విధముగా కథనము గలదు. ఇది తరువాత మరొక సందర్భములో జరిగి ఉండవచ్చును. మొత్తానికి ఏది ఏమైనప్పటికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల పట్ల చూపిన కనిరకము మరియు హుజూర్ (స) చేసిన దుఆల ఫలితముగా కథనములో తెల్పినట్లు ఆచరణలోకి వచ్చింది.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించిరి. మదీనాలో ఒక యూదుడు ఉండేవాడు. ఖర్జూర తోటలో క్రొత్త ఫలములు వచ్చువరకు అతడు నాకు ఋణమును ఇచ్చేవాడు. నా భూమి రోమా అనే ఒక బావి ప్రక్కన గల మార్గములో ఉన్నది. ఒక సంవత్సరము గడిచిపోయినది. కాని ఫలముల దిగుబడి తక్కువగా ఉండెను. ఇంకా పూర్తిగా ఫలములు పరిపక్వం చెందలేదు. ఫలములను కోసి వేలం వేయు సమయంలో ఆ యూదుడు తన ఋణమును వసూలు చేసుకొనుటకు అక్కడికి చేరుకొనెను. కాని ఆ సంవత్సరము అతని రాక వరకు నేను ఇంకా ఫలములను కోయలేదు. అందుకై నేను అతనిని మరొక సంవత్సర కాలం వ్యవది ఇవ్వమని అడిగినాను. కాని అతడు నిరాకరించెను. ఈ కారణం చేత నా తోటను తన ఆధీనంలోకి తీసుకోవాలనే దురాశతో అతడు ఉన్నాడు. ఈ విషయము గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగానే హుజూర్ (స) ఇతర అనుచరులతో పదండి మనము వెళ్ళి జాబిర్ కోసం ఆ యూదుడిని వ్యవధి అడుగుదామని అనుచరులను తీసుకొని హుజూర్ (స) నా తోటకు వచ్చి, యూదున్ని వ్యవధి అడిగిరి, అందుకు ఆ యూదుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి ఓ అబుల్ ఖాసిం! నేను అతనికి వ్యవధిని ఇవ్వలేను అని సమాధానం ఇచ్చెను. యూదుని ప్రవర్తన విధానమును చూసి హుజూర్ (స) ఖర్జూర తోటలో ఒకసారి చుట్టు తిరిగి వచ్చిరి. ఆ తరువాత మరొకసారి యూదుడిని వ్యవధి అడిగిరి. అయినా కూడ అతడు మరల నిరాకరించెను. ఇంతలో నేను కొన్ని ఖర్జూర పండ్లను తెంపుకొచ్చి హుజూర్ (స) కు అందించితిని. వారు (స) వాటిని ఆరగించిరి. జాబిర్ ! నీ తోటలో విశ్రాంతి తీసుకొనుటకు గుడిసే ఎక్కడ ఉన్నదని హుజూర్ (స) అడిగిరి. నేను ఆ ప్రాంతమును చూపగా, నా కొరకు అక్కడొక చాపను పర్చుము, నేను అక్కడ కొంత సమయం విశ్రాంతి తీసుకుంటానని తెల్పిరి. నేను అలాగే చేసితిని. వారక్కడ నిద్రించిరి. వారు మేల్కొన్నప్పుడు నేను మరొకసారి కొన్ని ఖర్జూరములు అందించితిని. వాటిలోని కొన్నింటిని వారు (స) ఆరగించిరి. ఆపై నిలబడి ఆ యూదునితో మరల వ్యవధిని అడిగిరి. ఇప్పుడు కూడ అతడు నిరాకరించెను. ఫలితముగా హుజూర్ (స) మరొకసారి తోటలో చెట్ల చుట్టు తిరిగివచ్చిరి. ఆ తరువాత జాబిర్! ఖర్జూర పండ్లను అమ్మకానికి సిద్ధం చేసి, ఆ యూదుని ఋణమును తీర్చువేయుమని ఆదేశించిరి. నేను ఫలములను కోయడం ప్రారంభించాను. ఆ సమయంలో వారు (స) ఖర్జూర చెట్ల మధ్యలో నిలబడి ఉండిరి. నేను ఫలములను వేలం వేసి ఆ యూదుని ఋణమును తీర్చివేశాను. అయినప్పటికి మరికొన్ని ఖర్జూర పండ్లు మిగిలిపోయాయి. ఈ శుభవార్తను నేను హుజూర్ (స) కు తెలుపగా, హుజూర్ (స) నేను అల్లాహ్ ప్రవక్తనని సాక్ష్యమిస్తున్నాని పలికిరి.

(సహి బుఖారి కితాబుల్ అత్ అమ, బాబ్ అర్రతుబ్ వ త్తమరూ...... హదీస్ సంఖ్య 5443)

అనగా ఇక్కడ అద్భుతం జరిగింది. ఇక్కడ జరిగినటు వంటి అసాధారణమైన ఘటనకు కారణం అల్లాహ్ తాలా నా దుఆలను స్వీకరించును, నా పనులలో శుభములను కల్పించును అని తెలియజేయుటకే జరిగింది. కావున ఎక్కడైతే మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణా మరియు దుఆల ఆమోదితం వలన ఫలములలో శుభములు చేకూరిన సంఘటనను చూసితిమో అక్కడ ఋణమును చెల్లించుటకు అనుచరులు తపన పడడంను కూడ చూసాము. ఈ స్ఫూర్తియే ఒక స్వచ్ఛమైన విశ్వాసుని ప్రత్యేకత కావలెను. కొన్ని సార్లు మన సమాజంలో కూడ అహ్మదీయులు అనబడుచూ ఈ విషయాలపై ఎలాంటి తపనను చూపరు. ఋణము చెల్లించు విషయములో కాలయాపణ చేస్తుంటారు. సంవత్సరాలు గడిచిపోతాయి. వ్యాజ్యములు నడుస్తుంటాయి. కావున మనము కూడ ఈ విషయాలను దృష్టియందుంచుకోవాలి. అంతేగాకా నా బైఅత్ చేసిన తరువాత అనుచరుల ఆదర్శనకు అనుగుణముగా తమను తాము తీర్చిదిద్దుకొనుము అను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పదాలను సదా గుర్తుంచుకోవాలి. వాటిని అలవర్చుకొనుము. అప్పుడే మసీహ్ మరియు మహ్దీ ఆగమనం తరువాత ఏర్పడవలసిన సమాజం నిర్మాణమవుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 413)

ఋణము తీర్చు ప్రాముఖ్యతను గురించి హజ్రత్ జాబిర్‌తో కూడ ఒక కథనము గలదు. కాని అంతకు ముందు మరొక విషయమును తెలిపెదను. మరి కొన్ని కథనాలలో ఈ విధముగా గలదు. ఋణము చెల్లించడం జరిగిందని తెలిసినప్పుడు హజ్రత్ ఉమర్ (ర) అక్కడికి చేరుకొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్‌తో జరిగిన సంఘటన ఏమిటో తెలుసుకొనుమని ఆదేశించిరి. అందుకు హజ్రత్ ఉమర్ నేను అడుగవలసిన అవసరం లేదు. మీరు ఒకసారి తోట మొత్తం చూసివచ్చినప్పుడే అతని ఋణము చెల్లించబడునని నాకు నమ్మకం కలిగెనని, ఆపై రెండవ సారి చుట్టు తిరిగి వచ్చినప్పుడు నాకు పూర్తి నమ్మకము కుదిరినదని సమాధానం ఇచ్చిరి.

(సహి బుఖారి, కితాబుల్ ఇస్తిఖ్‌రాజ్ బాబ్ ఇజా ఖజా అవ్ జాజ్ ఫిద్దీన్. హదీస్ 2396)

నేను ముందుగా తెల్పినట్లు ఆ ఋణమును చెల్లించు ప్రాముఖ్యతను తెల్పు మరొక కథనమును హజ్రత్ జాబిర్ (ర) ఉల్లేఖించిరి. ఒక అనుచరునిపై రెండు దీనార్ల ఋణముండగా వారు మృతి చెందిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్లం అతని జనాజ నమాజ్‌ను చదివించుటకు నిరాకరించిరి. ఋణము నేను చెల్లిస్తానని మరొక అనుచరుడు బాధ్యత తీసుకొనెను. అప్పుడు వారు (స) జనాజ నమాజ్‌ను చదువించిరి. బాధ్యత తీసుకున్న వ్యక్తిని నీవు ఋణము చెల్లించితివా? లేదా? అని రెండవ రోజు హుజూర్ (స) గారు అడిగి తెలుసుకొనిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 4-5, హదీస్ 14590)

ఋణము తీర్చు ప్రాముఖ్యత ఇది. ఇలా కలత చెందవలెను. కాని హజ్రత్ జాబిర్ తో మరొక కథనము కూడ ఇట్లు లభించును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. ఒక విశ్వాసి ధనము వీడినచో అది అతనికి కుటుంబ సభ్యులకు లభించును. కాని ఆస్థిపాస్తులున్నను ఋణము చెల్లించుటకు సరిపోనిచో, పూర్తి ఋణము చెల్లించబడును. నిరాధార సంతానమును వీడినచో, అతని ఋణము చెల్లించుట మరియు అతని సంతానమును పోషించు బాధ్యత తీసుకోబడును.

(సహి ముస్లిం కితాబుల్ జుమా హదీస్ 2005)

అనగా ప్రభుత్వం తీసుకొనును. అధికారులు చేయుదురు. అనాథలను

పోషించుట, వారి అవసరాలను తీర్చుట గురించి ఇస్లాంలో గొప్పగా బోధించబడెను. అందుకే ఇది ప్రభుత్వ బాధ్యత అని హుజూర్ (స) తెల్పిరి. ఈ రెండు సంఘటనలు వివిధ సందర్భములకు చెందినవి. ఒకవైపు రెండు దీనార్ల ఋణము గల వారి జనాజ చదివించుటకే నిరాకరించిరి. రెండవసారి బంధువులు ఈ బాధ్యతను తీసుకోవాలని సూచించిరి. ఇవి రెండు వేరువేరు సందర్భాలలో జరిగినట్లు కనిపించుచున్నవి. మొదటి సందర్భము అనవసర ఖర్చులకు ఋణము తీసుకొనువారికి ఋణ ప్రాముఖ్యతను తెలియజేయుటకై, మరియు వారి సమీప బంధువు, మిత్రువులకు వారి బాధ్యతలను గూర్చి తెలియజేయుటకై, నచ్చజెప్పుటకై తెలిపిరి. ప్రాముఖ్యతను తెలుపుటకు సంబంధిత బంధువులు బాధ్యత తీసుకోవాలని సూచించిరి. రెండవ సందర్భములో అనాథల పోషణ, అతని ఋణము చెల్లించుటకు సంబంధిత బంధువులు బాధ్యత తీసుకోవాలని సూచించిరి. ఎలా మము మన పౌరుల హక్కులను చెల్లించాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు సూచించిరి. కనుక ఇందులో ఇస్లామీయ ప్రభుత్వముల కొరకు గుణపాఠము గలదు. కాని దురదృష్టవశాత్తు ఇస్లామీయ ప్రభుత్వంలో అధికముగా పౌరుల హక్కులు ఉల్లంఘించబడుచున్నవి.

హజ్రత్ జాబిర్ (ర)ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కనికరించినట్లు మరో సంఘటన గలదు. ఉల్లేఖుడిట్లు తెలిపెను. నేను హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారి వద్దకు వచ్చి, మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వినిన విషయమును తెలుపమని కోరితిని. హజ్రత్ జాబిర్ ఇట్లనిరి. ఒక ప్రయాణములో నేను హుజూర్ (స) వెంట ఉన్నాను. ఆ ప్రయాణం యుద్ధమునకు చెందినదా లేకా ఖాన కాబా ప్రదర్శన చేసి వచ్చునదా నాకు సరిగా గుర్తుకు లేదని ఉల్లేఖుడు తెలిపెను. మొత్తానికి మేము మదీనాకు తిరిగి వస్తుండగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. తమ కుటుంబ సభ్యుల వద్దకు త్వరగా వెళ్లదలచిన వారు వెళ్ళవచ్చును. హజ్రత్ జాబిర్ (ర) ఇట్లనిరి. ఇది విని మేము త్వర త్వరగా వెళ్ళుచుంటిమి. ఖాకి రంగుపై గల నా ఒంటే పై నేను కూర్చున్నాను. దానిపై ఎలాంటి మరకలు లేకుండెను. ప్రజలు నా వెనుక ఉండిరి. నేను వెళుచుండగా నా ఒంటే అక్కసారిగా నిలిచిపోయింది. నేను ఎంత కదిలించిన కదలలేదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఒంటెను చూసి నీవు క్షేమముగా కూర్చొనుము అని నాకు తెలిపి, తమ కొరడాతో ఒక్కసారి కొట్టిరి. ఒంటె ఎగిరి గంతేసి నడవడం ప్రారంభించెను. అనంతరం చాలా వేగంగా నడివసాగెను. ఈ ఒంటెను విక్రయిస్తావా? అని హుజూర్ (స) నన్ను అడిగిరి. అందుకు నేను అవును విక్రయించెదనని సమాధానమిచ్చితిని. మేము మదీనాకు చేరుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలసి మస్జిద్‌లోకి ప్రవేశించిరి. నేను కూడ వారి వెంట వెళ్ళితిని. ఆ ఒంటెను మస్జిద్ బయట గల ఒక రాయి కొనకు కట్టివేసితిని. నేను హుజూర్ (స) తో ఇది మీ ఒంటే అని హుజూర్ కు అప్పగించితిని. అప్పుడు హుజూర్ (స) బయటకు వచ్చి ఆ ఒంటే చుట్టు తిరిగి చూసిరి. ఇది మా ఒంటేయేనా అని అడిగిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనేక బంగారు నాణేలు పంపిస్తూ వీటిని జాబిర్‌కు ఇవ్వమని అనచరులకు సూచించిరి. ఆ తరువాత నీవు పూర్తి ధరను పొందితివా? అని హుజూర్ (స) మరల నన్ను ప్రశ్నించిరి. అందుకు నేను పొందిననాని సమాధానం ఇచ్చితిని. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ధర, ఈ ఒంటే రెండు నీవేననిరి. (సహి బుఖారి, కితాబుల్ జిహాద్ బాబ్ మన్ జరబ దఅబ్బతు ఫైర ఫీల్ ఘజ్వా హదీస్ 2861)

ఆ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణించుతూ ఒంటేను , దాని ధరను కూడ వారికి తిరిగి ఇచ్చివేసిరి.

నీళ్ళు తీసుకరావడం కోసం ఈ ఒంటే ను ఉపయోగించేవారు, కావున బహుశా ఈ కారణం వలన తిరిగి ఇచ్చివేసి ఉండవచ్చును. అంతేగాకా హజ్రత్ జాబిర్ (ర) మామగారు మరియు వారి సమీప బంధువులు కూడ ఈ ఒంటేనే నీటి కోసం ఉపయోగించేవారు. బహుశా వారు నీవు ఆ ఒంటెను ఎందుకు అమ్మినావు, ఇప్పుడు మేము నీళ్ళు ఎలా తీసుకరావాలని వారు నిలదీయవచ్చును. (సహి బుఖారి, కితాబుల్ జిహాద్, బాబ్ ఇస్తఅజాన్ అర్రజులు అల్ ఇమామ్ హదీస్ 2967)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో, పిల్లలతో కరుణతో వ్యవహరించేవారు.

అల్లాహ్ తాలా ఆయా అనుచరుల స్థాయిని పెంచుగాకా! వారి పుణ్యములను కొనసాగించు అనుగ్రహము అల్లాహ్ తాలా మనకు కల్గించుగాకా!

ఈ సంక్షిప్త జుమా ప్రసంగం తరువాత నేను ఇప్పుడు వినమ్ర సద్గుణములు గల ఇద్దరు కీ॥శే॥ వారిని గూర్చి మీకు తెలియపర్చెదను. వారిలో ఒకరు సిరియాకు చెందిన గౌ॥ బిలాల్ అదల్బి గారు. కొద్ది రోజుల క్రితం వీరు కారు దుర్ఘటనలో తీవ్ర గాయాల పాలై మార్చి 17, 2018వ తేదీన రాత్రి ఒకటిన్నరకు గుండేనొప్పితో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. బిలాల్ గారు 1978వ సం॥లోజన్మించిరి. వారికి 17 సం॥ వయస్సులో ఉండగా వారి అహ్మదీయ సోదరుడు వారికి డాక్టర్ ముసల్లమ్ అద్దరోబి గారి కంపెనిలో ఉద్యోగం చూపించిరి. ఫలితముగా వారికి అక్కడ జమాఅత్‌తో పరిచయం ఏర్పడింది. కొంత కాలం తరువాత వారు బైఅత్ చేసినారు. డాక్టర్ గారిట్లు తెల్పిరి. సిరియాలో 2010 నుండి మేము అనేక మంది అహ్మదీయుల గృహాలలో నమాజ్‌లు సల్పేవారము. ఆ సంవత్సరము మేము ఖాదియాన్ నుండి తిరిగి వచ్చిన తరువాత వారు నా వలన బైఅత్ చేసినారనే కారణంతో నేను బిలాల్ గారిట్లో నమాజ్ సల్పేవాడిని. వారు ఎంతో ఆనందముతో నన్ను అనుమతించిరి. ఆతిథ్య మర్యాధలు వారి ప్రత్యేకత. మీ వలన నాకు అహ్మదియ్యత్ గూర్చి తెలిసిందని వారు కృతజ్ఞతను చూపేవారు. ఎంతో గొప్పగా చూసుకునేవారు. జమాఅత్ సదర్ గారు వారిని గూర్చి ఈ విధముగా తెల్పిరి. బిలాల్ గారికి క్రీడా దుస్తువుల దుకాణం ఉండేది. వారు ఆ దుస్తువులతో అవసరమున్న సోదరులందరికి సహాయం అందించేవారు. ఒకవేళ వారి వద్ద దుస్తువులు లేకున్నను ఇతర దుకాణాల నుండి కొనుగోలు చేసి ఇచ్చేవారు. ఎంతో పౌరుషం గలవారు. ధరించుటకు ఏమియు లేని వారిని చూసి తల్లడిల్లిపోయేవారు. వారికి ఏమైన ఇబ్బంది ఎదురైనచో వారి ఇబ్బందిని దూరం చేయుటకు ప్రయత్నించేవారు. తమ పిల్లల పట్ల కూడ చాలా శ్రద్ధ చూపేవారు. వారిని చాలా మంచి పాఠశాలలో చేర్పించినారు. వారు మృతి చెందుటకు రెండు రోజుల ముందు మేము వారి ఇంట్లో నమాజ్ సల్పుచుంటిమి. హెరు చందా వస్సియత్, తహరీఖే జదీద్, వఖ్ఫే జదీద్‌కు చెందిన మొత్తం చాందాలను చెల్లించినట్లు సెక్రటరి మాల్ తెల్పిరి. అంతేగాకా వారు కొన్నటువంటి నూతన ప్లాట్‌ను కూడ వసియ్యత్‌లో చేర్చినారు. ఎంతో శ్రద్ధతో చందా చెల్లించేవారు. వాటిని గుర్తుంచుకునేవారు.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

మానవ సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారు. నమాజ్‌లను , దుఆలను క్రమం తప్పకుండా పఠించేవారు. ఖలీఫా పట్ల చాలా ప్రేమను కల్గి ఉండేవారు. ప్రతి జుమా ప్రసంగంను ఆలకించేవారు. మరల సదర్ గారు ఇలా తెల్పిరి. నేను మరుసటి వారం జుమా ప్రసంగపు సారంశమును వినిపించుచుండగా వారు వస్త్రమును అడ్డుపెట్టుకొని రోధించేవారు. ఖలీఫాగారు నా గురించే లేదా నన్ను ఉద్దేశించే ఇలా ఆదేశించుచున్నారని అనేవారు. వారు తమ జ్ఞాపకార్థం 11 సంవత్సరాల ఒక కుమారుడిని, 12 సం॥ ఒక కూతురున్ని వడిచి వెళ్ళిరి. జర్మనీలో వారి అహ్మది పెద్ద సోదరుడు గలడు. వారి మరొక సోదరుడు మరియు ఇద్దరు సోదరీమణులు అమ్మదియ్యత్‌ను స్వీకరించలేదు. ఎంతో వ్యతిరేకించేవారు. వారి జనాజ సమయం వచ్చినప్పుడు అల్లాహ్ తాలా మహాత్యం వలన వారి సోదరుడు మీరే అనగా అహ్మదీయులే మా మస్జిద్‌కు వచ్చి జనాజ చదువించగలరని కోరిరి. ఎలాంటి ఆటంకము ఏర్పడలేదు. అంతేగాకా అల్లాహ్ తాలా కృప వలన అనేక అహ్మదీయేతరులలో అనేకులు మాతో పాటు వారి జనాజ చదివినారని కూడ తెల్పిరి.

రెండవ జనాజ సలీమా మీర్ గారిది. వీరు సదర్ లజ్నా ఇమాఇల్లాహ్ కరాచిగా బాధ్యతలు చేపట్టుచుండిరి. అబ్దుల్ ఖదీర్ డార్ గారి సతీమణి. వీరు కూడ మార్చి 17 2018వ తేదీన 90 సం॥ వయస్సులో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తండ్రి మీర్ ఇలాహి బక్ష్ గారు అనుచరులు. గుజ్‌రాత్‌కు చెందిన షేఖ్‌పూర జిల్లాకు చెందిన వారు. మీర్ ఇలాహి బక్ష్ గారు1904వ సం॥లో బైఅత్ చేసిరి. వారి తల్లి మర్యమ్ భేగం మద్రసతుల్ కవాతీన్ విద్యార్థిని. పవిత్ర ఖుర్ఆన్ పాఠములతో వారికి ప్రత్యేక అనుబంధము ఉండేది. 1964వ సం॥లో సలీమా గారి వివాహం జరిగింది. దేశ విభజన తరువాత వీరు కరాచికి వలస వచ్చిరి. 1961వ సం॥లో వీరు ఈరాన్ వెళ్ళిరి. అక్కడ మూడు నాలుగు అహ్మదీయ కుటుంబాలు ఉండేవి. వీరు వారి కోసం జుమా నమాజ్ కోసం ఏర్పాట్లు చేసినారు. 1964వ సం॥లో వీరి భర్త పరమపదించిరి.ఆ తరువాత వీరు కరాజిలో ఉన్న తన సోదరుడు మీర్ అమానుల్లాహ్ ఖాన్ గారి వద్దకు తిరిగి వచ్చిరి. 8 మంది పిల్లలను సంరక్షించుకుంటూ మరల వారు చదువును ప్రారంభించిరి. ఆ తరువాత వారు బి.ఏ వరకు చదువును పూర్తి చేసిరి. చదువుతో పాటు లజ్నా కార్యలయములో కూడ పని చేయడం ప్రారంభించిరి. ముందుగా ఉత్తరాలకు జవాబులు వ్రాసేవారు. ఆ తరువాత అనేక పదవులను చేపట్టుచూ కరాచిలో లజ్నా సేవలు చేయు భాగ్యమును పొందిరి. 1981లో ముంతజీమ కమిటి ఏర్పాటు చేయబడినప్పుడు హజ్రత్ మూడవ ఖలీఫా గారు వీరిని ముంతజీమా కమిటికి అధ్యక్షురాలిగా నియమించిరి. ఈ విషయంను ప్రకటించినప్పుడు నేను చాలా ఆశ్చర్యమునకు గురైనారు. ఇంత పెద్ద బాధ్యతను నేను ఎలా నెరవేర్చగలనని ఆలోచించేదానిని వారే స్వయముగా ఒక సందర్భములో తెల్పిరి. మరల వారిట్లు తెల్పిరి. ఒకవైపు ఖలీఫా పట్ల వినయం, మరోవైపు అనుభవంలేని తనం మరియు చాలా పెద్ద బాధ్యత. నేను దుఆలలో మునిగిపోయి అల్లాహ్‌ను సహాయ ఆర్జించే దానిని. పని ప్రారంభించ సాగితిని. త్వర త్వరగా కార్యవర్గ కమిటీలను సమావేశపర్చే దానిని. నిర్వాహన స్థావరాలను సందర్శించడం జరిగింది. అందరికి వినయం, వ్యవస్థ పట్ల అనుబంధము, ఇస్లామీయ గుణగణాలను అలవర్చుకోవడం. దురాచారములకు వ్యతిరేకముగా పోరాడడం. అనవసరమైన ఆరోపణలు చేయకూడదని, కొందరికి ఇలాంటి అలవాటు ఉంటుంది. ప్రత్యేకించి మహిళలో అధికముగా ఉంటుంది. నేడు పురుషులు కూడ అనవసరముగా వ్యవస్థపై ఆరోపణలు చేయడం ప్రారంభించారు. మన వ్యవస్థలో ఇలాంటి ఆరోపణలు ఉండకూడదని వారికి గట్టిగా నచ్చజెప్పిరి. అధికముగా ఇస్తిఖ్‌ఫార్ చేయాలని పదే పదే శ్రద్ధ కల్పించిరి.హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్‌కు కూడ ఉత్తరము వ్రాసేవారు. అల్లాహ్ తాలా మహాత్యం వలన కరాచి జమాఅత్ అభివృద్ధి చెంద సాగింది. 1961లో వారు ఈరాన్‌లో లజ్నా కార్యక్రమములు చేపట్టారు. ఆ తరువాత పాకిస్తాన్‌లో. మరల 1986 నుండి లజ్నా కరాచి యొక్క ముఖ్య కేంద్ర సభ్యురాలిగా ఎన్నికగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ గారు మరల వారిని సదర్ లజ్నా కరాచిగా నియమించిరి. ఆ తరువాత వారు 1986 నుండి 1997 వరకు సదర్ లజ్నా బాధ్యతలను చేపట్టిరి. లజ్నా కరాచి వారు పుస్తకములు ప్రచురించు విషయంలో వీరి కాలంలోనే అధికముగా సఫలీకృతులైనారు. వాటిలో 60 పుస్తకాలు 2 సేవీనియర్స్ ప్రచురించబడినవి. వీరి కాలంలోనే దాయి ఇల్లాహ్ తరగతులు ప్రారంభమైనాయి. ఈ చర్య వలన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ (ర) చాలా ఆనందమును వ్యక్తం చేసిరి. ఆపై అల్లాహ్ తాలా కృపానుసారం మీరు చాలా బాగా పని చేయుచున్నారని కొనియాడుచూ అల్లాహ్ తాలా మీ ఆరోగ్యములో, మీ వయస్సులో, మీ సంతోషంలో అధిక శుభములు కలుగజేయుగాకా! మీ సహాయకులకు కూడ అల్లాహ్ తాలా ఇరులోకాలలో మంచి ప్రతిఫలములను నొసంగుగాకా! అని మనస్పూర్తిగా వారిని ఆశీర్వదించిరి.

వారి చేపట్టిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ వారి సేవలను బాగా కొనియాడారు. ఒక ఉత్తరములో హజ్రత్ ఖలీఫతుర్రబెహ్ (ర) గారు ఇలా వ్రాసిరి. మీ నుండి కరాచి లజ్నకు చెందినా వినమ్రపూర్వక, విశ్వాసభరిత భావాలతో కూడిన నివేదిక నాకు అందినది. నేను మీ అందరి మనోభావాలను, వినమ్రతను మనస్పూర్తిగా గౌరవిస్తున్నాను. మీకు మేలు చేకూర్చమని నేను సదా అల్లాహ్‌తో దుఆ చేయుచున్నాను.నాకు ప్రియమైన జ్ఞాపకాలను అల్లాహ్ తాలా గతములో కన్న గొప్ప రీతిలో తిరిగి తేవాలని వేడుకుంటున్నాను.

సలీమా మీరు 36 సం॥ వయస్సులో భర్తను కోల్పోయినది. వారి కుమార్తె ఇలా వ్రాసిరి. కాని ఏనాడు వారు ఎలాంటి అసహనం, కృతఘ్నతతో కూడిన పదాలు వారి నోటి నుండి వెలువడలేదు. అన్ని విషయాలలో వారు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపెవారు. ఎల్లప్పుడు సవ్యమైన ఆలోచనలను కల్గి ఉండేవారు. పిల్లలలో కూడ ఈ రకమైన ఆలోచనలనే చూడాలని పరితపించేవారు. వారి మరొక కూతురు ఇలా తెల్పిరి. నా భర్త అనారోగ్యమునకు గురి అయ్యేను. వారు చివరి క్షణంలో ఉన్నారు. ఆ సమయంలో మా తల్లిగారు అనగా సలీమా మీరు గారు నా వద్దకు వచ్చిరి. వారు నాకు మొదటి వస్తువుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَيۡنَا بَعۡضَ الۡأَقَاوِيلِ۔ لَأَخَذۡنَا مِنۡهُ بِالۡيَمِيۡنِ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ الۡوَتِيۡنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

గారి మల్పూజాత్ పుస్తకమును ఇచ్చిరి. ఆ తరువాత నేను కూడ మీ తండ్రి మృతి చెందిన తరువాత మల్పూజాత్‌తోనే జీవితం గడిపాను. అన్ని విషయాలను అల్లాహ్ తాలాకు అప్పగించానని తెల్పినది. మరల వీరు ఇట్లు తెల్పిరి. అన్ని ప్రేమల కన్న అధిక ప్రేమ అల్లాహ్ ప్రేమ కావలెను. మరల వారి కూతురు ఇలా తెల్పిరి. భర్త చివరి క్షణాలలో ఉండగా డాక్టర్ నన్ను సంతకం చేయమని సూచించెను. ఆ క్షణంలో నన్ను నేను అదుపు చేసుకోలేకపోయాను. కన్నీటిదారలు కారునట్లు రోధించ సాగితిని. ఒక్కసారిగా గట్టిగా రోధించసాగితిని. మా తల్లి కూడ నారోధనను ఆలకించినది. ఆ సమయంలో నేను చాలా బాధలోఉన్నాను. సలీమా మీరు గారు అక్కడే కూర్చొని ఉన్నారు. కూతురి భర్త మరణించుచున్నాడు. కూతురు చాలా బాధలో ఉన్నది. నేను ఆసుపత్రి నుండి బయటకు వస్తూ మా తల్లి గారైన సలీమా మీరు గారి వద్ద నిల్చుచున్నాను. కాని మా తల్లిగారు నీవు నా కూతురువేనా అని గద్దించినది. నా కూతురు ఇంత అసహనాన్ని ప్రదర్శించదు. నీవు ఇంత పెద్దగా ఎందుకు ఏడ్చుచున్నావు. ముందు చూపించే సహనమే అసలైన సహనం అనబడుతుంది. తరువాత అందరు సహనంను పాటిస్తారు. నీ భర్త దేవుని న్యాసము. అతడు ఇచ్చాడు. అతని వస్తువు కావున అతడు తిరిగి తీసుకున్నాడు అని హితోపదేశం చేసినది.

నలుగురు కుమార్తేల తరువాత ఒక కుమారుడు జన్మించినాడు. కొంత కాలము తరువాత అతడు మృతి చెందినాడు. అతడు అల్లాహ్ న్యాసము అయినందున అతడు తిరిగి తీసుకున్నాడని ఎంతో సహనం, ఓర్పుతో చెప్పేవారు. ఖలీఫాను ఎన్నడు వీడకూడదని, ఖిలాఫత్‌తో సత్సంబంధాలు కొనసాగించాలని ఎల్లప్పుడు చెప్పేవారని వారి పిల్లలు చెప్పేవారు. ఎంతో పకడ్బందీగా ముసుగు ధరించేవారు. ముసుగు విషయములో ఎక్కడైనా బలహీనత చూసినచో ఇతరుల మనస్సు నొప్పించకుండా మంచి రీతిలో నచ్చజెప్పేవారు. వారి మరోక కూతురు ఇలా తెల్పిరి. మా చిన్న చెల్లెలు కోసం సంబంధం వచ్చినప్పుడు ముందుగా నేను అమ్మాయిని చూస్తాను ఆ తరువాత మిగితా విషయాలు మాట్లాడుకుందాం అని తెలుపెను. తన కూతురు పెళ్ళి సంబంధం. తల్లి వెంటనే సంబంధం కుదిరినా పర్వాలేదు కాదు కాని ముసుగు లేకుండా ఎక్కడికి రాదని సమాధానం ఇచ్చినది. మరో కూతురికి లండన్‌లో డ్రైవింగ్ పరీక్ష నిర్వహించబడెను. ఇన్‌స్పెక్టర్ పురుషుడైనందున పురుషులతో ఒంటరిగా వెళ్ళరాదని తోడుగా వచ్చినది. ప్రజలు హేళన కూడ చేశారు. అయినా కూడ వారు వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదు. తలపై దుపట్ట గాని ముసుగు గాని ఎల్లప్పుడు వేసుకొని ఉండాలని పదే పదే హెచ్చరించేవారు. లజ్న పుస్తకాలలో అందరి ఖలీఫాల ఉపదేశములు గల పుస్తకం " ఓడిని వాలియోంకే లియే పూల్ " ముసుగు ధరించువారికి పుష్పములు. పుష్పములు కోరుకున్నచో ముసుగు ధరించవలెనని బోధిస్తుండేవారు. పూలు ముసుగు ధరించేవారి కొరకే. వారి ఒక మనుమరాలు ఇలా తెల్పిరి. నా వివాహం నిశ్చయమైన తరువాత హజ్రత్ నవాబ్ ముబారకా భేగం గారి పుస్తకములో కూతురును అప్పగించునప్పుడు చేయు హితోపదేశములను చిహ్నాలతో నిర్దేశించి పదే పదే వాటిని చదవని నాకు ఇచ్చారు.

మరల వారిట్లు తెల్పిరి: యువతులు అర్ధరాత్రి వరకు పంక్షలలో ఉండటను వీరు ఇష్టపడేవారు కాదు. కళాశాల సమయంలో కూడ మా తోటి మిత్రుల ఇళ్ళలో ఏదేని కార్యక్రమము ఉన్నచో తోడుగా వచ్చేవారు.

నేడు కొందరు కొందరు యువతులు అర్ధరాత్రి వరకు కార్యక్రమాలలో పాల్గొనడంను, రాత్రి బస చేయడాలను గూర్చి ప్రశ్నిస్తుంటారు. ఇది పూర్తిగా తప్పుడు పద్ధతి. మన పిల్లలు ఈ అలవాట్ల నుండి దూరముగా ఉండాలి.

మరల ఇట్లు తెల్పిరి. మా ఫజర్ నమాజ్ తప్పిపోయినచో ఆ రోజు మొత్తం మాతో మాట్లాడేవారు కాదు. మాకు వారి నుండి ఇదొక పెద్ద శిక్ష. ఒకసారి అమెరికాలోని షికాగోకు వచ్చి ఉండిరి. ఒక కార్యక్రమములో ఒక మహిళ మ్యూజిక్ పెట్టుకొని, ఇతరులను ఆకర్షించు విధముగా నడుస్తుండగా వెనుక నుండి ఆ మహిళ వద్దకు వెళ్ళి ఆమేను పట్టుకొని మ్యూజిక్‌ను ఆపివేయమని హెచ్చరించిరి. ఆపై నాట్యము చేయువారిని ఏమంటారో నీకు తెలియదా? అని ప్రశ్నించిరి.


ఒక క్రైస్తవ బాలికను పెంచుకొనిరి. ఆ బాలికకు దుఆలను నేర్పించిరి. అనేక సుగుణాలను గూర్చి నేర్పించిరి. ఆ బాలిక నేను బహుశా సగం అమ్మదీయురాలిని అయ్యాను అని చెపుకోసాగింది.

అమతుల్ బారి నాసిర్ గారిట్లు వ్రాసిరి: సోదరి సలీమా మీర్ గారితో అల్లాహ్ తాలా చాలా కాలం వరకు సేవలు తీసుకున్నాడు. వారిప్పుడు ప్రపంచములో లేకున్నను. వారి ద్వారా శిక్షణ పొందిన అనేక సభ్యురాళ్ళు ప్రపంచ నలుమూలలో లజ్న ఉపశాఖలలో సేవలందిస్తూ వారి పేరును, వారి పనులను సజీవంగా నిలబెట్టుచున్నారు. వారి పేరు ఉత్తమ సేవకురాలిగా గుర్తింపు పొందినది. ఎల్లప్పుడు చాలా సహాయకురాలిగా నిలచేవారు. పనిని నేర్పేవారు. పేరు సాధించాలనే కోరిక వారికి ఉండేది కాదు. వారితో పని చేయువారికి పనిని గూర్చిన పూర్తి అవగాహణ కల్పించాలని చాలా వరకు తాపత్రయ పడేవారు. పుస్తకాలను ప్రచురించు సమయంలో తమ బృంద సభ్యులను చాలా వరకు ప్రోత్సహించిరి. చివరి వయస్సు వరకు వారు పనిపై ఇతర దేశాలకు వెళ్ళవలసి వచ్చేది. జమాఅత్ పనులలో ఎలాంటి అంతరాయం కల్గకూడదని ముందుగానే వారు కేంద్రం నుండి మరో తాత్కాలిక సదర్ లజ్న కోసం అనుమతి తీసుకునేవారు. ఎంతో వినయంగా మీటింగ్‌ను ఏర్పాటు చేసి వారికి పూలమాల వేసి శ్రీమతి బట్టీ గారిని సదర్ కుర్చిలో కూర్చుండబెట్టి మనస్సును హత్తుకునే విధముగా సేవలను గూర్చి వాటి ప్రాముఖ్యతను గూర్చి ఎంతో గొప్పగా ఉపన్యసించేవారు. ఎంతో వినయముగా తమ బాధ్యతల నుండి వారు తప్పుకొనిరి. వారి మృతి కూడ అంతేగొప్పగా వారిని ఆవహించింది.

కావున కొన్ని సందర్భాలలో జమాఅత్ సేవల నుండి వారిని తప్పించబడినప్పుడు లేదా వారిని అనుమతించనప్పుడు ఈ విషయంపై చాలా పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తుంటారు. అలాంటి వారికి ఇక్కడ గుణపాఠం గలదు. ఒకవేళ అనుమతి లభించినచో అల్ హమ్‌దు లిల్లాహ్. ఒకవేళ అనుమతి లభించనిచో అప్పుడు కూడ అల్లాహ్ తాలా కృతజ్ఞతలు తెలుపవలెను. జమాఅత్ కు సేవ చేయడానికి ఇతర మార్గాలను అన్వేషించవలెను. అంతేగాని పదవి లభించినప్పుడే సేవ చేయాలని చూడడం బావ్యాం కాదు.

మరల వారిట్లు తెల్పిరి. పన్నుల్నింటిని ఎంతో చక్కగా, గోప్యముగా

(12వ పేజిలో చదువుము. )






(2వ పేజి తరువాత చదువుము. )

లిల్లాహి అనే పదాలలో ముసల్మానులకు ఈ విధముగా బోధించడం జరిగింది. మీ ఆరాధ్యదైవము ఎవరిని వారిని ప్రశ్నించినపుడు, వారిని అడిగినపుడు ప్రతి ముసల్మాను వ్యక్తి తాను విధిగా ఇవ్వవలసిన సమాధానమేమనగా, సమస్త స్తోత్రములన్నియు ఎవరికి ప్రత్యేకించబడినవో అతడే నా ఆరాధ్యదైవము. అతని ద్వారా ప్రదర్శింపబడని శక్తి, సంపూర్ణత అనేది ఏమియు లేదు. " (తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 1, పుట 82, అనుబంధము) అనగా అన్ని రకాల శక్తులు, మహాత్యములు కేవలం అతని నుండే ప్రదర్శించబడుతాయి. అతనికొరకే ప్రత్యేకించబడ్డాయి.

మరల అల్ హమ్‌దు లిల్లాహ్ యొక్క వాస్తవమును తెల్పుతూ మరొక ఇట్లనిరి: మరొక చోట వారు సూరహ్ ఫాతిహ్ అధ్యాయమును విశ్లేషిస్తూ వారిలా తెల్పిరి. "అల్ హంద్ లిల్లాహి.... అనగా, అన్ని రకాల పొగడ్తలు, స్తోత్రములు కేవలం అతనికే చెందును. అతని నామము అల్లాహ్. అల్ హమ్‌దు లిల్లాహ్ నుండి ఈ వాఖ్యాము ఎందుకు ప్రారంభించబడినదనగా, అల్లాహ్ తాలా యొక్క ఆరాధాన ఆత్మయొక్క ఉత్సాహం, ఆకర్షనతో ముడిపడి యున్నది. ఎప్పటి వరకైతే ఒక వ్యక్తి అన్ని రకాల ప్రత్యేకతలు కల్గినవాడై ఉండనంత వరకు, అతనిని కలసినప్పుడు మనస్ఫూర్తిగా కొనియాడాలనే కోరిక కలగనంత వరకు ప్రేమా అభిమానంతో నిండిన ఆ ఆకర్షన అతనిపట్ల స్థిరపడదు." ఒకవేళ మానవుడు దృష్టి సారించినచో అసలైన పొగడ్తలు కేవలం అల్లాహ్ తాలా కొరకే వెలువడుతాయని గుర్తించును. ఎందుకనగా అతడే ప్రత్యేకతలన్నింటికి అర్హుడు. మరల ఇట్లనిరి. " సంపూర్ణమైన కీర్తనలు రెండు విధాల ప్రత్యేకతలు గలవారి కొరకే వెలువడుతాయి. ఒకరు చాలా అందముగా ఉన్నవారి కొరకు, మరొకరు అధిక ఉపకారి కొరకు." ఈ విషయాలు ఉన్నపుడే వారి కొరకు మనస్ఫూర్తిగా పొగడ్తలు వెలువడును. ఒకరు అందముగా ఉన్నవారు, సౌందర్యముగా ఉన్నవారు. మరొకరు ఉపకారులు. అప్పుడే మానవుడు వారిని పొగడును, వారికి కృతజ్ఞతలు తెలుపును. మరల ఇట్లనిరి: " ఒకవేళ ఎవరిలోనైన ఈ రెండు ప్రత్యేకతలు ఉన్నచో వారికోసం మనస్సు ఆకర్షింపబడుతుంది. పవిత్ర ఖుర్‌ఆన్ తెల్పునది కూడ ఇదే. అల్లాహ్ తాలా తన రెండు ప్రత్యేకతలను సత్యము కోరువారి కోసం ప్రదర్శించును. ఫలితముగా అట్టి అసాధారణమైన శక్తి వైపు ప్రజలు ఆకర్శితులవుదురుగాకా!," సౌందర్యము, ఉపకారం అల్లాహ్ తాలా విశిష్టతలు. ఇవి ప్రజలపై బహిర్గతమై ప్రజలు దేవుని వైపు ప్రేమాభిమానాలతో ఆకర్శితులు కావలని పవిత్ర ఖుర్‌ఆన్ కూడ కోరుకుంటుంది. మరల ఇట్లనిరి: " ఆత్మపరమైన ఉత్సాహంతో, ఆకర్శనతో అతని దాసత్వంను స్వీకరించవలెను. "

(అయ్యామే సులాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 247)

మరల వారిట్లు తెల్పిరి: " ఎందుకనగా అల్లాహ్ తాలా అన్ని విశిష్టతల సమూహకుడు, అందుకే అతనిలోనే అన్ని రకాల విశిష్టతలు కనిపించును. వీటి ద్వారా అతని సౌందర్యము కూడ బహిర్గతమగును. " ఎందుకనగా మనకు తెలిసినను, తెలియకున్నను విశిష్టతలన్ని అతనిలోనే ఉన్నాయి. అందుకే ఆ విశిష్టతలు ఏకం కావడం వలన అతని సౌందర్యము బహిర్గతమవుతుంది. " ఉపకార విషయమునకు వచ్చినచో అల్లాహ్ తాలా యొక్క ఉపకారపు ప్రయోజనం అందరి కన్న ఎక్కువగా మానవులకు చేకూరుతుంది. ఎందుకనగా దేవుని సర్వ ప్రాణుల నుండి మానవుడే ప్రయోజనము పొందుతుంటాడు. " (అయ్యామే సులాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 247-248)

మానవునిపై అల్లాహ్ తాలా ఉపకారములు అధికముగా ఉన్నాయి. అల్లాహ్ సృష్టించిన ప్రాణులన్ని మానవునికి ప్రయోజనం చేకూర్చడం కోసమే సృష్టించబడినవి. తనకు నచ్చినచోట ఆయా ప్రాణుల నుండి ప్రయోజనం పొందవచ్చును. అతని విశిష్టతలు సౌందర్యము వలన బహిర్గతమయ్యే ప్రయోజనాలు, ఉపకారము వలన బహిర్గతమయ్యే ప్రయోజనాలు వీటిని నుండి ఎక్కువగా మానవుడే ప్రయోజనం పొందుతున్నాడు. మానవునికే ప్రయోజనం చేకూరుతుంది. కావున మనము ఎంతగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపవలెనో ఈ విషయం ద్వారా అర్థమవుతుంది.

కావున మనస్ఫూర్తిగా అతన్ని భక్తితో ఆరాధించడం మన విధి. మనము అతని స్వచ్ఛమైన భక్తులము కావాలని ఈ విషయాలు కూడ కోరుకుంటున్నాయి. అని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకునేవారము కావలెను. అంతేగాకుండా ముసల్మానులైనందుకు అల్లాహ్ స్తోత్రములు స్మరించుచు, అతనికి కృతజ్ఞతలు తెలుపుట ఒక సాధారణ మానవుని కంటే మనపై అధికముగా గలదు.

మనము ముసల్మానులమైనందున అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చడమే గాకుండా అతని భక్తుల హక్కులను కూడ నెరవేర్చవలెను. తన దాసులపై బహిర్గతము చేయు దేవుని సౌందర్యము, ఉపకార విశిష్టతల వలన మనము అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయుటకు మనము అతని దాసుల పట్ల కూడ సౌందర్యవంతముగా, ఉపకారకులుగా వ్యవహరించాలి. మనము ఇలా నడుచుకున్నపుడే మనము అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ యొక్క భావమును సరిగా అర్థం చేసుకున్నవారమై, ఆ తరువాత వాటిని మన ఆచరణల ద్వారా ప్రదర్శించిన వారమగుదుము. ఎక్కడైతే ఆరాధనలతో పాటు దేవుని దానుని హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నించెదమో, అక్కడ తమ సోదరులతో అప్యాయత అనురాగాలతో వ్యవహరిస్తూ, ప్రేమ శాంతి సందేశాలను నలువైపుల వ్యాపింపజేయుటకు, సమాజంలో కూడ ప్రేమానురాగాలతో జీవనం కొనసాగిస్తూ, ఒకరు మరొకరి హక్కును చెల్లిస్తూ పర్వదినము యొక్క వాస్తవ సంతోషమును పొందువారలము కావలెను.

కావున మనము మన సంతోషాల సమయంలో కూడ ఇటువైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. కేవలం స్వయముగా సంతోషాలను అనుభవించడమే గాకుండా, సమాజంలో కూడ అందరికి సంతోషములు పంచువారలము కావలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెల్పిరి. వారి ఉపదేశములు అనేకములుగా కలవు, కాని మనము ఏ స్థాయి మేరకు మన శక్తి సామర్థ్యలతో సౌందర్యము, ఉపకార విశిష్టతలను సాధించవచ్చునో తెల్పు వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను. ఎవరేవరి ఏ మేర వరకు శక్తి సామర్థ్యములు ఉన్నవో ఆ స్థాయి వరకు ఆచరించుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా మనము నిజమైన పర్వదిన వేడుకలను ఆ స్థాయిలను సాధించుటకు ప్రయత్నించినప్పుడే జరుపుకున్న వారమగుదుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: " అల్లాహ్ తాలాతో పావనమైన అనుబంధమును ఏర్పర్చుకోవడమే సత్కార్యమనబడును. అతని పట్ల గల అభిమానం నరనాలలో జీర్ణించుకపోవాలి. అల్లాహ్ తాలా తెల్పినట్లుగా ఇన్నల్లాహ్ యఅమురు బిల్అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇతాయిజిల్ ఖుర్బా (నహల్ :91) అల్లాహ్‌తో న్యాయముగా వ్యవహరించడమనగా అతని అనుగ్రహములను గుర్తుచేసుకుంటూ అతనికి స్వచ్ఛమైన విధేయునిగా మారడమే. మరెవరిని కూడ అతనికి భాగస్వాములను చేయకూడదు. ఈ విషయంలో ప్రగతి సాధించుము అప్పుడే ఈ స్థాయి ఉపకార స్థాయి అనబడుతుంది. అంతేగాకుండా అతని అస్థిత్వంపై మనము స్వయముగా అతనిని చూచుచున్నామనే భావన కల్గునట్లు నమ్మకంను ఏర్పర్చుకోవాలి. నీతో సత్ప్రవర్తనతో వ్యవహరించని వారి పట్ల కూడ నీవు సత్ప్రవర్తనతో వ్యవహరించుము. అంతకు మించి నీపట్ల వ్యవహరించాలని కోరుకున్నచో సత్కార్యపు మరొక స్థాయి ఏమిటనగా దేవున్ని సహజమైన పద్ధతిలో ప్రేమించుము. అంతేగాని అతనిని ప్రేమించడం వలన మనకు స్వర్గం లభిస్తుందని, ప్రేమించనిచో నరకం లభిస్తుందనే భయంతో కాకూడదు. ఇవియే కాకుండా ఒకవేళ స్వర్గం నరకం రెండు లేవని ప్రకటించినను అప్పుడు

కూడ అతని పట్ల గల ప్రేమలో ఎలాంటి వ్యత్యాసం ఏర్పడకూడదు. ఇలాంటి ప్రేమ ఉన్నప్పుడే అతనిలో ఒక ఆకర్శన కల్గుతుంది. మధ్యలో ఎలాంటి అవరోదాలు ఎదురుకావు."

మరోక చోట ఇలా తెల్పిరి: " దేవుని ప్రాణులతో ఎంతగా వ్యవహరించుమనగా నీవు వారి బంధువుల వలే గోచరించవలెను. ఈ స్థాయి అన్నింటిని మించిన స్థాయి. ఎందుకనగా ఉపకారములో ఒక స్థాయి స్వలాభం ఉండును. ఒకవేళ ఎవరైనా అపకారమును తలపెట్టినచో వెంటనే వారితో నేను నీకు ఫలాన సమయంలో ఫలాన ఉపకారము చేశానని గుర్తుచేసే అవకాశముంటుంది. కాని సహజమైన ప్రేమలో ఏ విధముగానైతే తల్లి తమ శిశువు పట్ల చూపుతుందో అట్టి ప్రేమలో ఎలాంటి స్వలాభం ఉండదు. ఒకవేళ చక్రవర్తి కూడ మీరు మీ పిల్లలను హత మార్చినను మీపై ఎలాంటి చర్య తీసుకోబడదని ప్రకటించినా కూడ ఏ తల్లి కూడ తన పసిపాపను హతమార్చుకోదు. పైగా అట్టి చక్రవర్తిని దూషిస్తుంది. నిజానికి ఆ శిశువు యవ్వనంలోకి అడుగిడిన తరువాత తాను మరణిస్తాననే వాస్తవము కూడ ఆ తల్లికి తెలుసు. అయినా కూడ మాతృత్వ ప్రేమా వలన ఆ తల్లి తన శిశువుని సంరక్షించడంలో ఎలాంటి అశ్రద్దను కనబర్చదు. అనేక సందర్భాలలో తల్లి దండ్రులు వృద్ధాప్యంనకు చేరుకుంటారు. ఆ వయస్సులో కూడ వారికి సంతానం కల్గినను వారు ఆ సంతానంతో ఎలాంటి ప్రయోజనం పొందలేమని కూడ గ్రహిస్తారు. అయినా కూడ వారు ఎంతో ప్రేమతో వారిని పోషిస్తుంటారు. ఇది ఒక సహజసిద్ధమైన చర్య. ఈ స్థాయికి చేరిన ప్రేమనే ఇయితా ఇజిల్ ఖుర్బాలో సూచించడం జరిగింది. ఇలాంటి ప్రేమయే అల్లాహ్ తాలాపట్ల చూపించాలి. ఉన్నత స్థాయిని పొందాలనే ఆకాంక్ష ఉండకూడదు, అవమానంకు గురి అవుతామనే భయం ఉండకూడదు."

( మల్ఫూజాత్ సంపుటి 6, పుట 181-182, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఈ ఉపదేశములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో సూక్ష్మముగా మనకు మన రెండు విధాల హక్కుల చెల్లింపులో ఉన్నత స్థాయిని సాధించు దిశగా దిశానిర్దేశం చేసిరి. అల్లాహ్ తాలా హక్కును చెల్లించు విధానం మరియు అతని పట్ల చూపవలసిన ప్రేమ మరియు అల్ హమ్దు లిల్లాహి యొక్క వాస్తవ అవగాహన మరియు అల్లాహ్‌తాలకు కృతజ్ఞతలు తెలుపు విధానాలన్నింటిని మనకు తెలపడం జరిగింది. అదే విధముగా అల్లాహ్ తాలా ప్రాణుల హక్కులను చెల్లించు విధానం, వారితో వ్యవహరించు స్థాయి కూడ నేర్పించిరి. ఈ సూత్రాలే నేడు ప్రపంచంలో నిజమైన సంతోషాలను పండిస్తూ, శాంతికి ఆలయముగా నిలుచునట్లు చేస్తాయి.

మరల ప్రాణుల హక్కులను, అల్లాహ్ తాలాతో ఏర్పచుకోవలసిన సంబంధాలను గూర్చి విపులీకరిస్తూ ఒక నూతన కోణంలో ఇలా వివరించారు. విషయము ఇంతకు ముందు చెల్పినదే అయినను పదబంధంలో ఒక నూతనత్వం కనిపిస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: "దేవుడు మీ నుండి ఏమి కోరుకుంటున్నాడు?. కేవలం మీరు మానవజాతి పట్ల న్యాయముగా వ్యవహరించుము, అంతకు మించి మీకు ఎలాంటి ఉపకారం చేయనివారికి కూడ మీరు ఉపకారం చేయుము. మరొక అడుగు ముందుకు వేస్తూ మీరు దేవుని ప్రాణుల పట్ల వారి రక్తసంబంధీకుల వలే సానుభూతిని చూపించుము."

ఇక్కడ సత్కార్యముల ప్రామాణికమును ఏ స్థాయిలో చూపడం జరిగిందో చూడండి. నీపట్ల ఉపకారం తలపెట్టని వారికి కూడ నీవు ఉపకారం తలపెట్టుము. ఇదే ఒక విశ్వాసి లక్ష్యము. ఎవరైనా మీకు సవ్యముగా నడుచుకున్నచో, ఏదేని ఉపకారం మీకు తలపెట్టినచో వారిపట్ల మీరు సద్భావనతో వ్యవహరిస్తారు. కాని ఎవరైతే నీ పట్ల ఉత్తమముగా వ్యవహరించరో వారిపట్ల నీవు ఉత్తతముగా వ్యవహరించడమే అసలైన పుణ్యమనబడును.

మరల వారిట్లు తెల్పిరి: " తల్లులు తమ పిల్లల పట్ల చూపిన విధముగా నీవు దేవుని ప్రాణుల పట్ల వారి రక్తసంబంధీకుల వలే సానుభూతిని చూపించుము. ఎందుకనగా ఉపకారం తలపెట్టుటలో కొంత స్వలాభం అంతర్లీనమై ఉంటుంది. అంతేగాకా ఉపకారం చేయువారు ఏదో ఒక సమయంలో తాను చేసిన ఉపకారమును గుర్తు చేయడం జరుగుతుంది. కాని సహజసిద్దమైన మాతృత్వ ప్రేమ వలే సత్కార్యము చేయువారు ఎన్నడు ఆ సత్కార్యమును బహిర్గతపరుచరు. కావున సత్కార్యములను ఆచరించు చివరి మరియు ఉన్నతమైన స్థాయి సహజసిద్దమైన స్థాయి, అది మాతృత్వంతో పోలి ఉండును. ఈ సూక్తిలో కేవలం ప్రాణులను ప్రస్తావించడమే కాకుండా దేవుని గూర్చి కూడ ప్రస్తావించడం జరిగింది. దేవునితో న్యాయముగా వ్యవహరించడమనగా అతని అనుగ్రహాలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ, అతని పూర్తి విధేయుడై ఉండడం. " (ఇక్కడ పై విషయాన్ని మరల ప్రస్తావించడం జరిగింది) " అల్లాహ్ తాలాతో సానుభూతిగా వ్యవహరించడమనగా అతనిని వీక్షిస్తున్నంత నమ్మకాన్ని అతని పట్ల కలిగి ఉండడం. అల్లాహ్ తాలాతో ఇయితా ఇజిల్ ఖుర్బాగా వ్యవహరించడమనగా అతనిని స్వర్గపు ఆకాంక్షతోగాని, నరకపు ఆవేదనతతో గాని ఆరాధించకూడదు. ఒకవేళ స్వర్గం మరియు నరకం లేకున్నను అభిమానం, అనుసరణలో ఎలాంటి వ్యతాస్యం రాకుండా ఆరాధించడం."

(కిస్తిహ్‌యే నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 30-31)

చిన్న చిన్న విషయాలకే ప్రజలు అల్లాహ్ తాలా మా దుఆలను ఆలకించలేదు, అందుకే ఈ విధముగా జరిగింది, ఈ సమస్య ఏదురైనదని అల్లాహ్ తాలాపై పిర్యాదులు చేస్తూంటారు. అతని అనుగ్రహాలను జ్ఞప్తికి తెచ్చుకోరు. అందుకే ఇక్కడ అతని అనుగ్రహాలను, కృపను జ్ఞప్తికి తెచ్చుకొని, సహజమైన రీతిలో అతనిని ఆరాధించమని తెలుపడం జరిగింది. ఈ ప్రామాణికమును మనము పొందవలెను. దీనిని సాధించిన రోజునే మనము అసలైన సంతోషమును పొందగలము.

అల్లాహ్ తాలా మనపై అనంఖ్యాకముగా ఉపకరించుచున్నాడు. ప్రతిరోజు మనము అసంఖ్యామైన అనుగ్రహాలను పొందుతూనే ఉంటాము. వాటిని గుర్తుచేసుకుంటూ అల్లాహ్ తాలాకు విధేయుడై జీవితమును గడపడం వదిలివేసి, అనేకులు అల్ హమ్దులిల్లాహ్ అని పఠిస్తూ కూడ అతని పట్ల కృతజ్ఞతను చూపించడం లేదు. అనగా ఏదేని లాభం చేకూరినచో అల్ హమ్దు లిల్లాహ్ అని కూడ పలకడం లేదు. లేదా మరే విధముగా కూడ వారు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపరు. ఆనంద సమయాలలో అల్లాహ్ తాలా మన నుండి ఏమి ఆశిస్తున్నాడు అనే విషయాన్ని పూర్తిగా మరచిపోతుంటారు.

అలాంటప్పుడు అల్లాహ్ తాలా పట్ల మానవుడు ఏ విధముగా ఉపకారిగా మారును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అన్ని సందర్భాలలో మనకు మార్గదర్శనం చేయడం జరిగింది. క్రమశిక్షణను నేర్పించడం జరిగింది. కావున వారు (అ) ఇట్లనిరి. అల్లాహ్ తాలా పట్ల ఉపకారిగా మారు విధానమేమనగా, అతని ఉపకారములను అనుక్షణం గుర్తుచేసుకుంటూ, అతనిని నీవు నీ కన్నులతో వీక్షించుచున్న భావన కలుగు స్థాయికి చేరుకోవలెను. ఇదే ఒక స్వచ్ఛమైన విశ్వాసి లక్షణం. అల్లాహ్ తాలా మనలో ఈ స్థితిని ఏర్పచ్చుకొను అనుగ్రహమును కల్పించుగాకా!. కేవలం కృతజ్ఞతలకే పరిమితం కాకుండా మనము నిస్వార్థముగా, స్వచ్ఛతతో, పూర్తి అభిమానంతో, అతని సౌందర్యమును, అతని సానుభూతులను తలచుకుంటూ అతనిని ఆరాధించు అవకాశం కల్పించూ గాకా!,

ఈ విషయాలను తెలియపర్చుటకు మరి కొన్ని ఉపదేశాలను మీ ముందు ప్రస్తావించెదను. ఈ విషయమును గూర్చి తెల్పుచూ మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " తన పట్ల, తన ప్రాణుల పట్ల న్యాయముగా వ్యవహరించుమని అల్లాహ్ తాలా ఆదేశించడమైనది. అనగా దేవుని హక్కులను, అతని ప్రాణుల హక్కులను నెరవేర్చుము. ఒకవేళ

సాధ్యమైనచో న్యాయము చేయకూర్చడమే కాకుండా ఉపకారం చేయుటకు ప్రయత్నించుము. అనగా విధ్యుక్త ధర్మమును మించిన స్వచ్ఛతతో అతనిని నీవు చూచునట్టి స్థాయిలో దాసత్వంను అవలంభించుము." ఫరజ్ నమాజ్‌లను అల్లాహ్ తాలా నిర్ధేశించినాడు. ఐదు పర్యాయపు నమాజ్‌లు, పర్వదిన నమాజ్‌ను విధిగావించినాడు. ఉపకారము అనగా అతడు విధించిన ఫరజ్ నమాజ్‌ల హక్కులను చెల్లించుతూ నవాఫిల్ నమాజ్‌ల వైపు కూడ ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. స్మరించడంను, స్మృతించడంను కూడ మానవుడు అలవాటు చేసుకోవాలి. " హక్కులను మించి ప్రజలతో సద్భావన దృక్పథంతో వ్యవహరించాలి. ఒకవేళ అంతకు మించిన సామర్థ్యమున్నచో నిస్వార్ధముగా, నిరాపేక్షణతో దేవున్ని ఆరాధిస్తూ, రక్త సంబంధీకుల వలే దేవుని ప్రాణులతో వ్యవహరించవలెను."

(షఅనే హఖ్, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పుటూ 361-362)

మరల మానవ సేవను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ బోధనలను ప్రస్తావిస్తూ మరొచోట వారిలా తెల్పిరి. "తమ సోదరులతో, మానవ సమాజంతో న్యాయబద్ధముగా నడుచుకొనుము. మీ హక్కులను మించి ఏ మాత్రం కూడ వారి నుండి ఆశించకుము. ఎల్లప్పుడు న్యాయమును అనుసరించుము." వారిపై ఎలాంటి దౌర్జన్యము చేయకుము. నీ హక్కును మాత్రమే సేకరించుము. మీ హక్కులను పొందుటకు వారిపై దౌర్జన్యము చేస్తూ, వారి హక్కులను హరించివేయకుము. ఎందుకనగా ఇది న్యాయ సూత్రమునకు వ్యతిరేకము. అందుకే న్యాయబద్ధముగా నడుచుకోవడములోనే న్యాయము గలదు. తమ హక్కులను మించి ఎలాంటి ఆకాంక్షను కల్గి ఉండరాదు. కొందరు వ్యాజ్యములలో తమ హక్కులను మించి ఆశించడం జరుగుతుంది. "ఈ స్థాయిని అధిగమించ దలచినచో ఉపకార స్థాయి గలదు. అదే మనగా నీవు నీ సోదరుని దుష్టత్వమునకు భిన్నముగా సత్ప్రవర్తనను ప్రదర్శించుము. అతడు నీకు కల్గించిన బాధకు ప్రతిఫలముగా అతనికి సుఖమును చేకూర్చుము. నిర్మోహమాటంతో, సానుభూతితో వారిని ఆధరించుము. ఆ తరువాత ఇయితా ఇజిల్ ఖుర్బా స్థాయి గలదు. అనగా నీవు నీ సోదరులకు ఎన్ని పుణ్యకార్యముల చేసినను, వారికి ఏ స్థాయిలో మంచిని కల్పించినను వారి నుండి నీవు ప్రతిఫలముగా ఏమి ఆశించకూడదు. అది కూడ కేవలం నిస్వార్ధముగా, సహజమైన రీతిలో నీ నుండి చేకూరవలెను. సమీపబంధుత్వం వలన ఒక బంధువు మరొక బంధువుకు సహకరించుకున్నట్లుగా ఉండవలెను. ఇది సుగుణాల పరిపూర్ణతకు చేరుకొను చివరి స్థాయి. మానవసేవా దృక్పథంలో ఎలాంటి స్వార్థం, స్వలాభం, స్వప్రయోజనములు దాగి ఉండకూడదు, కేవలం సోదరభావం, మానవ అనుబంధంల ఉత్సాహం ఉన్నతస్థాయిలో ఉండాలి. నిర్మొహమాటముగా, కృతజ్ఞతభావంను కల్పించుకొనుటకు, దుఆలను ఆకాంక్షిస్తూ, మరేవిధమైన వాంచను కల్గి ఉండకుండా కేవలం స్వభావరీత్యా ఉండాలి. "

(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 551-552)

నిర్మొహమాటముగా, నిరాశజనకంగా, మానవుడు కృతజ్ఞుడగుననే ఆలోచనలు లేకుండా, మరేవిధమైన ఆంతర్యము లేకుండా సత్కార్యములు చేయాలి. అంతేగాని నేను సత్కార్యములు చేసినచో అతడు నా కోసం దుఆలు చేయునని కూడ ఆలోచించరాదు. ఎలాంటి ఆకాంక్ష లేకుండా చేసిన సత్కార్యమే అసలైన సత్కార్యము. ఇలాంటి సత్కార్యమే మానవ స్వభావం నుండి వెలువడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మానవజాతి పట్ల సానుభూతిని వ్యక్తపర్చు విషయంను గూర్చి పదే పదే అనేక సందర్భాలలో మనకు హితోపదేశం చేసిరి. ఒకచోట వారు (అ) "కొందరు దేవుని హక్కులను చెల్లిస్తారు, నమాజ్‌లు సల్పుతారు, ఉపవాస దీక్షను కొనసాగిస్తారు, చూడడానికి చాలా గొప్ప ఆరాధకులుగా, పుణ్యాత్ములుగా కనిపిస్తారు కాని మానవుల హక్కులను చెల్లించు విషయంలో మాత్రం వారి వ్యవహారశైలి మారిపోతుంది. వారి సత్కార్యముల ప్రామాణికము మారిపోతుందని" కూడ తెలిపారు. ఇది అక్షర సత్యము. నాకు కూడ కొందరు ఇలాంటి విషయాలను వ్రాస్తుంటారు. ప్రజల వ్యవహారముతో ఈ వాస్తవము బహిర్గతమవుతుంది. ఇతరులను గూర్చి వదిలి వేయుము మా భర్తలు, తండ్రులు మస్జిద్‌కు వెళ్ళుతుంటారు, నమాజ్‌లు సల్పుతుంటారు కాని ఇంట్లో మాత్రం వారి వ్యవహార శైలి భిన్నముగా ఉంటుందని కొందరు మహిళలు తమ భర్తలను గూర్చి, కొందరు పిల్లలు తమ తండ్రులను గూర్చి కూడ వ్రాస్తుంటారు. అలాంటి సంఘటనలతో చెడు ప్రభావానికి గురై కొందరు పిల్లలు ధార్మిక వ్యవస్థ నుండి దూరం ఉండడం ప్రారంభించడం మొదలు పెట్టారు. జమాఅత్ కార్యకలాపాల నుండి దూరంగా ఉంటున్నారు. ఒకవేళ భార్య, పిల్లల పట్ల ఏవేని ఫిర్యాదులున్నచో భర్తలు ప్రేమతో వారికి సర్దిచెప్పుకోవాలి. అంతేగాని కోపగించుకోకూడదు. దాసుల హక్కులను చెల్లించడమనగా కేవలం బయటి వారికి సహాయం చేయడం, సేవ చేయడం కాదు దాని అర్థం. ముందుగా కుటుంబసభ్యుల హక్కులను నెరవేర్చాలి. బయటికి వెళ్ళి స్నేహితులతో బంధువుల వలే, బందువులతో అపరిచితుల వలే నడుచుకోవడం సబబు కాదు. అల్లాహ్ సత్ప్రవర్తనతో నడుచుకొనుటకు నిర్ధేశించిన స్థాయిలలో ముందు బంధువులను స్థానమును కల్పించెను. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను.

"అల్లాహ్‌ను ఆరాధింపుడు. అతనికి సమానులుగా ఇతరులను చేయకుము. తలిదండ్రుల పట్లను, బంధుమిత్రువుల పట్లను, అనాథల పట్లను, పేదల పట్లను, ఇంధువులైన పొరుగువారి పట్లను, బంధువులు కాని పొరుగు వారి పట్లను, మీ సహవాసమునందున వారి పట్లను, బాటసారుల పట్లను, మీ ఆధీనములో ఉన్నవారి పట్లను మిక్కిలి దయతో ప్రవర్తించుడు. నిశ్చయముగా అల్లాహ్ గర్వితుడిని, దాంభికుడిని ప్రేమించడు." (అన్నిసా-37)

కావున ఈ క్రమ పద్ధతిని గుర్తుంచుకోవలెను. తల్లిదండ్రుల తరువాత సమీపులు భార్య, పిల్లలు. ఆ తరువాత సోదర సోదరీమణులు. ఆ తరువాత సాధరణ ప్రజానికం. ఇందులో కూడ క్రమ పద్ధతి గలదు. ముందుగా పొరుగు వారు, ఆ తరువాత పొరుగున గల బంధువులు, ఆ తరువాత బంధువులు గాని పొరుగు వారు. ఒకచోట పొరుగు వారి పట్టికను వారు (అ) ఎంత వివరముగా తెల్పినారనగా మీ చుట్టు ప్రక్కల నలుబై గృహాల నుండి వంద గృహాల వరకు మీ పొరుగువారేనని నిర్ధారించడమైనది.

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 280)

ఆ తరువాత సమావేశాలలో తోడు కూర్చునేవారు, నమాజ్‌లలో వచ్చువారు, జుమా సల్పుటకు వచ్చువారు అందరు పొరుగువారిలో లెక్కింపబడుతారు. ప్రయాణం చేయునప్పుడు తోటి ప్రయాణికులు పొరుగు వారగుదురు. వారి పట్ల కూడ కరుణా, సానుభూతిని చూపాలి. ఎవరికి యజమానులుగా వ్యవహరించెదరో వారి పట్ల కూడ దయా ప్రపూర్ణతతో వ్యవహరించాలి. సానుభూతి చూపాలి. ఈ క్రమము ప్రకారం అందరి హక్కులను చెల్లించాలనే విషయాన్ని కూడ గుర్తుంచుకోవాలి. అంతేగాని కొందరి హక్కులు చెల్లించి మరి కొందరి హక్కులు చెల్లించకపోవడం సరైన పద్ధతి కాదు. ఏ ఒక్కరి హక్కును హరించిన ఫిర్యాదులు రాకూడదు.

మరల వారిట్లు తెల్పిరి: "మీరు అల్లాహ్‌ను ఆరాధించుడు. అతనికి సమానులుగా మరేవరిని చేయకుము. మీ తల్లిదండ్రుల పట్ల పరోపకారంగా వ్యవహరించుము. మీ సామీప్యుల పట్ల ఉపకారిగా వ్యవహరించుము. ( ఈ పరిదిలో భార్య, పిల్లలు, సోదర సోదరీమణులు, సమీప, దూర బంధువులందరు చేరుదురు.) అనాథల పట్ల కూడ ఉపకారిగా వ్యవహరించుము. నిరాధారుల పట్ల కూడ ఉపకారిగా వ్యవహరించుము. సమీపంలో గల పొరుగు వారు, దూరంలో ఉన్న పొరుగు వారు, పని చేయు చోట ఉన్న మిత్రులు, ప్రయాణంలో ఉన్న తోటివారు, నమాజ్‌లలో ప్రక్కన ఉండేవారు, ధార్మిక విద్యను అభ్యసించు సమయంలో వెంట కూర్చొనువారు. బాటసారులు, మీ అధీనంలో ఉన్న ప్రాణులు, మొదలగు వారందరితో దయతో వ్యవహరించుము. గర్వితుడితో,

గొప్పలు చెప్పుకొను వారితో , ఇతరులపై దయ చూపని వారితో అల్లాహ్ స్నేహం చేయడు.

(చష్మయే మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 208-209)

ఈ విషయాన్నే మరొక చోట ఈ విధముగా తెల్పిరి. " మీరు మీ తల్లిదండ్రులకు సత్కార్యములు చేయుడు, సామీప్యులతో, అనాథలతో, నిరాధారముల గలవారితో కూడ దయతో వ్యవహరించుడు. మీకు పరిచయం ఉన్న సమీప పొరుగు వారితో, మీకు పరిచయం లేని సమీప పొరుగు వారితో, బాటసారులతో, సేవకులతో, బానిసలతో ( ముందుగా జంతువులని తెలుపడం జరిగింది, కాని ఇక్కడ వాటిని వివరించడం జరిగింది.) మీ గుర్రాలతో, మేకలతో, ఎద్దులతో, ఆవులతో, పశుపక్షాదులతో, మీ అధీనంలో ఉన్న వారితో దయతో వ్యవహరింపుడు. ఎందుకనగా మీ ఆరాధకుడైన అల్లాహ్ తాలాకు ఇలా వ్యవహరించడం చాలా ఆనందమునిచ్చును. అతడు నిర్లక్ష్యం వహించు వారిని, స్వార్థపరులను ప్రేమించడు.

(ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 358)

సానుభూతిని చూపడంలో, సత్కార్యములు ఆచరించడంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జంతువులను కూడ మరచిపోలేదు. కావున జంతువులతో కూడ సానుభూతితో వ్యవహరించవలసి ఉన్నప్పుడు మనము మన కుటుంబీకులకు, భార్య పిల్లలకు ఎంతటి ప్రాధాన్యతనివ్వాలో ఒక్కసారి ఆలోచించాలి. ఆ తరువాత క్రమ పద్దతిలో అందరికి.

ఈ హక్కులను చెల్లించని వారిలో గర్వము ఉన్నదని, పొగరు ఉన్నదని, వీరు కృతఘ్నులని అల్లాహ్ తాలా పేర్కొనడం జరిగింది. వీరు అల్లాహ్ తాలాతో కూడ కృతఘ్నులుగానే ఉంటారు. అల్లాహ్ తాలా భార్యపిల్లలను ఇవ్వడం జరిగింది. ఒకవేళ వారితో ప్రేమతో వ్యవహరించనితో వారు అల్లాహ్‌కు కృతఘ్నులగుదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హక్కును గూర్చి ప్రత్యేకించి దాసుల హక్కులను గూర్చి ఒక చోట ఇలా తెల్పిరి.

" ధర్మాశాస్త్రములో రెండురకాల హక్కులను గూర్చి తెలియజేయడం జరిగింది. ఒకటి అల్లాహ్ హక్కులు, రెండవది అతని దాసుల హక్కులు. కాని నాకు తెలిసిన విషయమేమనగా, ఒకవేళ ఎవరైన దురదృష్టుడు కాకూడదని కోరుకున్నచో అల్లాహ్ హక్కులను చెల్లించడం చాలా సులభం. ఎందుకనగా అతడు మిమ్ములను భోజనం పెట్టమని అడగడం లేదు. అతని ఎలాంటి అవసరం లేదు. అతడు కేవలం తనను ఏకేశ్వరుడనని, తనకు సాటి ఎవరు లేరని విశ్వసించమని కోరుచున్నాడు. అతని పరిపూర్ణ విశిష్టతలను విశ్వసించుము. అతని అవతారులను విశ్వసించి వారిని అనుసరించుము. కాని దాసుల హక్కులను చెల్లించు విషయంలో కష్టాలు ఎదురవుతాయి. ఇక్కడికి వచ్చిన తరువాత మనస్సు మోసపోతుంది. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 19)

అందుకే సాధ్యమైనంత వరకు వాటిని అనగా దాసుల హక్కులను చాలా పరిరక్షించాలి, కాపాడాలి. పొరపాటున కూడ ఇతరుల హక్కులను హరించువారిగా మానవుడు మారకూడదు. కావున అల్లాహ్ తాలా యొక్క ప్రాణుల హక్కులను కూడ పూర్తి స్థాయిలో చెల్లించాలనే నిబంధన విశ్వాసులకు గలదు. ప్రత్యేకించి వారికి అతి సమీపంలో ఉన్న వారి హక్కులను చెల్లించాలి. ఎందుకనగా అల్లాహ్ తాలా వారిని బాధ్యులను చేసెను. కేవలం ఆర్థిక హక్కులనే చెల్లించడం కాదు, మనోభావాల హక్కులను కూడ చెల్లించాలి. మేము మా కుటుంబీకుల ఆర్థిక అవసారాలన్ని తీర్చిన కూడ వారు కృతఘ్నతనే చూపుచున్నారని కొందరు ఆవేదనను వ్యక్తపర్చుతుంటారు. ఒకవేళ పురుషులు వారి కుటుంబీకులకు ఆర్థిక అవసరాలను, వారి ఇతర అవసారాలను తీర్చినప్పుడు మహిళలలో, పిల్లలలో వారి భర్తల పట్ల, తండ్రుల పట్ల కృతజ్ఞత భావం ఏర్పడాలి. కాని పురుషులు గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా వారి మనోభావాలను కూడ దృష్టియందుంచుకోవాలి. ఇది కూడ హక్కులోని భాగమే. ఉత్తమముగా మసలుకోవడం, సత్ప్రవర్తనతో నడుచుకోవడం కూడ చాలా ముఖ్యం. కేవలం అన్నపానియాల అవసరాలను తీర్చడానికి మానవుడు జంతువు కాదు. మానవుల పట్ల మనోభావాల పరంగా కూడ సవ్యముగా నడుచుకోవాలి. ఈ విషయం పట్ల కూడ ప్రత్యేక శ్రద్ధను చూపాలి. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్వాసాన్ని పటిష్టపర్చుకోవడం కోసం రెండు రకాల హక్కులను తప్పక చెల్లించాలని తెలుపుచూ మరొకచోట ఇట్లనిరి:

" ధర్మానికి రెండు శాఖలు గలవు. ఒకటి దేవున్ని ప్రేమించడం, రెండవది మానవుల పట్ల ఎంతటి అభిమానంను చూపవలెననగా వారి బాధలను తన బాధలుగా భావించుకోవాలి. వారి కోసం దుఆలు చేయాలి."

(నసీమే దావత్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 464)

ఇక్కడ కూడ సామీప్యులను గూర్చి గల పట్టిక వలే మానవుల పట్ల చూపించు అభిమానంలో కూడ ఆ క్రమమే ఉంటుంది. సాధారణముగా అందరిని అభిమానించాలి. ఎంతగా అభిమానించాలనగా, వారి బాధలను తమ బాధలుగా భావించాలి. ఈ విషయంలో మనము చేయు నినాదం "అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" యొక్క వాస్తవము కూడ ఇదే. మానవజాతి పట్ల చూపు సానుభూతిలో ఎంతగా ఎదగవలెననగా వారి బాధలను తమ బాధలుగా భావించాలి. కాని తమ సమీపంలో ఉన్న వారి పట్లనే కల్మషం ఉన్నచో ఇతరులకు ఏ విధముగా సానుభూతిని పంచగలడు.

కావున ఈ కోణంలో కూడ ఈ పర్వదిన వేడుకలో తమ కుటుంబీకుల, తమ బంధువుల, తమ తోటివారి, ఇతరుల హక్కులను చెల్లించుట వైపు అందరు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. ఎక్కడైనా ఎవరిపట్ల గాని ఏవైన మనస్పర్థాలు ఉన్నచో వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించాలి. కఠినత్వంను దూరం చేసుకుంటు, మృదుత్వమును అలవర్చుకొనుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా లక్షణాలు పరిపూర్ణమైనవి. కాని అల్లాహ్ తాలా కూడ నా లక్షణాలకు ప్రతీకగా నిలవమని ఆదేశించెను. తమ తమ సాహాయశక్తులకు అనుగుణముగా అల్లాహ్ లక్షణాలను అలవర్చుకోవడం కూడ ఒక రకముగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞత తెల్పినట్లే అవుతుంది. అదే విధముగా తమ తమ సామర్థ్యములను బట్టి అతని సౌందర్యము, సౌభ్రాంతుత్వంనకు ఆదర్శముగా నిలువవలెను. ఫలితముగా పండుగ సంతోషములు కేవలం తమ వరకే, తమ పరిసరాల వరకే పరిమితం కాకుండా సమాజంలో కూడ వ్యాపిస్తాయి. ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులను చెల్లించువారలు కావలెను. అంతేగాకా జమాఅత్ ఐక్యతను కాపాడుకొనుటకు కూడ ఈ హక్కులను చెల్లించుకోవలసి ఉంటుంది. ఈ విధానం ఎక్కడైతే మనకు నిజమైన సంతోషాలను చేకూరుస్తుందో అక్కడ జమాఅత్ అభివృద్ధికి బాటలు వేసిన వారమవుతాము. ఈ విషయములో మనకు మార్గదర్శనం చేయుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి.

" నిస్సహాయ సోదరునికి సహాయం చేయు అలవాటును అలవర్చుకోవలెను. ఇద్దరు సోదరులున్నప్పుడు ఒకరికి ఈత వచ్చును, మరొకరికి ఈత రాదు. అలాంటప్పుడు రెండవ సోదరుడు మునిగిపోతున్నప్పుడు మొదటి సోదరుడు అతడిని మునిగిపోనివ్వాలా? లేకా కాపాడాలా?, ఇది ఎంతటి సిగ్గుచేటు. అతడు మునిగి పోకుండా కాపాడడం మొదటి సోదరుని బాధ్యత. అందుకోసమే పవిత్ర ఖుర్‌ఆన్‌లో తఅవను అలల్ బిర్రి వత్తఖ్వా అని హితబోధ చేయడమైనది. అనగా నిస్సహాయ సోదరునికి చేయుతనివ్వు. ఆచరణాత్మకమైన, ఆర్థిక పరమైన లోటుపాటులలో కూడ వారికి సహాయం అందించుము. శారీరకముగా ఉన్న బలహీనులకు వైద్యంను అందించుము. బలహీనులకు బలవంతులు సహకరించనంత వరకు అది ఒక జమాఅత్ అనబడదు. అందుకు తగిన సరైన విధానం వారి లోపాలను కప్పిపుచ్చడం. నూతన ముసల్మానులను చూసి హేళన చేయకుమని అనుచరులకు కూడ బోధించడం జరిగింది. ఎందుకనగా గతంలో మీరు కూడ ఇలాగే ఉండేవారు. అదే విధముగా పెద్దలు చిన్నలకు సేవలు చేయవలెను. మృదుత్వంతో,

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 3. Thursday, 03 MAY 2018 Issue No. 18**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

సున్నితముగా వారి పట్ల వ్యవహరించవలెను. ఒకరు మరొకరికి నష్టం చేసుకున్నచో అది జమాఅత్ అనబడదు. నలుగురు కూర్చున్నప్పుడు తమ బలహీన సోదరుని లోపాలను, తప్పులను చర్చించకుము. వారిని ద్వేషించకుము, హేళన చేయకుము. ఇలా ఎన్నడు చేయకూడదు. ఐకమత్యంతో బలం చేకూరాలి. సంఘటితం కావలెను. ఫలితముగా ప్రేమలు పెరుగును, శుభములు కలుగుతాయి..... సుగుణాల శక్తులను ఎందుకు విస్తరింప జేయకూడదు. ఇది అభిమానంను, సానుభూతిని, క్షమా గుణమును, కరుణను సాధారణముగా చేసుకున్నప్పుడే సాధ్యమవుతుంది. అన్ని అలవాట్లపై దయా, సానుభూతి, దాచిపెట్టడం వంటి వాటికి అధిక ప్రాధాన్యత నివ్వుము. చిన్నచిన్న విషయాలపై మనస్సును గాయపర్చు, బాధించునట్టి కఠిన వైఖరీలను ప్రదర్శించకూడదు.... కొందరు మరికొందరి తప్పులను క్షమించి దాచిపెట్టినప్పుడే జమాఅత్ ఏర్పడుతుంది. ఈ స్థితి నెలకొన్నప్పుడే ఒకరు మరొకరికి సహాయముగా నిలిచి ఒక డాలుగా ఏర్పడుతారు. అప్పుడే తమ సొంత సోదరుని కన్న ఎక్కువగా భావించు కొందురు....... అల్లాహ్ తాలా అనుచరులకు కూడ ఇలాంటి సోదర భావపు ఆలోచనలనే ఒక వరముగా అనుగ్రహించాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా వారికి లభించిన సోదరత్వం ఒకవేళ వారు బంగారు పర్వతాలను పంచిపెట్టిన కూడ వారికి దక్కేది కాదు. ఆ పరంపరను అనుసరించే అల్లాహ్ తాలా ఈ పరంపరను నెలకొల్పినాడు. అటు వంటి సోధరభావంను అతడు ఈ పరంపరలో కూడ పుట్టించును.”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 347-349)

కావున మనము అన్ని స్థాయిలలో ప్రేమాభిమానాలను, సోదరభావాలను నెలకొల్పుటకు మరియు హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. ఈ అంశాలే మనకు వాస్తవమైన పండుగ వాతవరణమును, సంతోషాలను పొందునట్లు చేస్తాయి. అల్లాహ్ తాలా మనలను తన నిజమైనా కృతజ్ఞులుగా చేయునుగాకా!. అతని ఆరాధనల హక్కులను కూడ చెల్లించు వారలము కావలెను. అతని దాసుల హక్కులను చెల్లించు వారలము కావలెను.

ఖుత్బా సానియా తరువాత మనం దుఆ చేయుదుము. దుఆలలో మనము నిజమైన భక్తులుగా మార్చుమని, దాసుల హక్కులను చెలించు స్వచ్ఛమైన విశ్వాలుగా మార్చుమని అల్లాహ్‌తో వేడుకున్నట్లుగా, నేడు జమాఅత్ అహ్మదియ్య సభ్యులపై గల సమస్యలను దూరం చేయమని కూడ వేడుకోవలెను. జమాఅత్ రూపంలో సమస్యలలో చిక్కుకున్న వారందరి సమస్యలు కూడ దూరం కావాలని దుఆలు చేయగలరు.

వ్యాజ్యాలలో చిక్కుకున్న వారిని వ్యాజ్యాల నుండి త్వరగా విముక్తి కల్పించమని దుఆలు చేయగలరు. ప్రత్యేకించి పాకిస్తాన్‌లో చాలా మంది దైవఖైదీలు గలరు. ద్వీపప్రాంతాలలోకూడ దైవ ఖైదీలు ఉన్నారు. వారు త్వరగా విడుదల కావాలని అల్లాహ్ తాలాతో దుఆ చేయగలరు. మరేవరైన ఏదేని సమస్యలలో ఉన్నచో వారిని ఆయా సమస్యల నుండి దూరం చేయమని దుఆ చేయగలరు.

ఖుత్బా సానియా మరియు దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా శుభాకాంక్షాలు తెల్పిరి.

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్. అందరికి “ఈద్ ముబారక్” పర్వదిన శుభాకాంక్షాలు. ఎం.టి.ఏ ద్వారా కూడ ప్రపంచమంతటికి “ఈద్ ముబారక్”. అల్లాహ్ తాలా మీ అందరికి పండుగ యొక్క నిజమైన సంతోషాలను కల్గించుగాకా!. అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్.

**(7వ పేజి తరువాత చదువుము. )**

చక్కబెట్టేవారు. హృదములో ఊహించుకున్న విషయంను కూడ వారు ఏనాడు బయటికి చెప్పేవారు కాదు. మరల అమతుల్ బారి నాసిర్ గారిట్లు వ్రాసిరి. అందరి రహస్యములను వారు ఎలా తమ హృదయములో గోప్యముగా ఉంచుకునేవారో అర్థమయ్యేది కాదు. ఇది చాలా ఉత్తమమైన గుణం. ఈ గుణంను నేడు ప్రతి ఒక్కరు అలవర్చుకోవలసిన అవశ్యకత గలదు.

కరాచి నుండి అమతున్నూర్ గారు ఇలా వ్రాసిరి. సలీమా మీర్ గారు చాలా వరకు ప్రేమను పంచేవారు. నిస్వార్థం, సాధారణ మనస్తత్వంను కలిగి ఉండడం, తమ సేవలను పటించుకోకుండా ఇతరుల సేవలను ఎంతో కొనియాడేవారు. ఎల్లప్పుడు చిరునవ్వు చిందించేవారు. అందమైన రూపంతో పాటు, అందమైన మనస్సును, మృదుస్వభాన్ని కూడ అల్లాహ్ తాలా వారికి అందించిరి. మరల వారిట్లు వ్రాసిరి. నన్ను సదర్ గా చేసినప్పుడు ఇది చాలా విశాల ప్రాంతం, నాకు ఈ పనిలో అనుభవం కూడలేదని, వాహనం కూడ నా వద్ద లేదని నేను విన్నవించుకోగా, అందుకు వారు ఏ మాత్రం బాధపడవలసిన అవసరం లేదు. నీ వెన్నంటూ నా కూతురు కూడ ఉంటుందని వారు ప్రోత్సహించిరి. అవసరము ఉన్నప్పుడు, పర్యటణలు చేయునప్పుడు నా కూతురిని సంప్రదించుము ఆమే కారును ఏర్పాటు చేయునని తెల్పిరి. లేదా నాకు ఒక్క సందేశమును ఇవ్వుము, నేను మీ కోసం నా వాహనాన్ని పంపించేదనని తెల్పిరి. ఈ విషయంలో ఏ మాత్రం బాధ పడకూడదని ధైర్యమునిచ్చిరి. వీరిలో చాలా వినమ్రత గలదు. సేవకురాలతో కలసి కూర్చొని వారితో సేవలు చేయించేవారు.

కరాచి ఇషాఅత్ కార్యదర్శి గారిట్లు వ్రాసిరి. సలీమా సోదరి గారితో 1986 సం॥ నుండి సేవలు అందించే అవకాశమును పొందినాను. వారు చాలా వినయ విధేయతలు కలిగి ఉండిరి. కరాచిలో అత్యంత ఉత్సాహముతో సేవలందించే ఒక మహిళ జమాఅత్ నుండి వెనుకకు జరిగిన తరువాత వారు తీవ్ర అనారోగ్యమునకు గురి అయినారని తెలియగా, వారి వద్ద ఉన్న జమాఅత్‌కు చెందిన కొన్ని అరుదైన వస్తువులు ఉన్నాయని తెలిసెను. సలీమా సోదరి ఆధ్వర్యములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహ్ తాలా దుఆలతో ఎంతో వివేకముతో వారిని సంప్రదించిరి. కాని వాటిని పొందకముందే ఆ మహిళ మృతి చెందిరి. అలాంటి వస్తువు ఏదైన ఉన్నచో వాకు తెలియజేయండి మేము అందుకు తగిన మూల్యమును చెల్లించెదమని వారి బంధువులను కూడ సంప్రదించిరి. ఫలితముగా వారికి ఒక పెట్టే లభించినది. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర హస్తముతో వ్రాసిన ఉత్తరములు, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రచనలు కూడ లభించినవి. ఆ పెట్టే కూడ చాలా చారిత్రాత్మకమైనది. దానిని వారు ఎంతో వివేకముతో సాధించిరి.

వీరు చాలా మర్యాదస్తురాలు, సాహసవంతురాలు, ఓపిక, సహనము పాటించేవారు, ఖిలాఫత్‌తో సత్సబంధము కలిగి ఉండేవారు. ఖిలాఫత్‌తోసంబంధము కలిగి ఉండాలని నొక్కిచెప్పేవారు. సత్కర్మలు పాటించేవారు. పుణ్యమును ఆదేశించేవారు. తమ వారికి, ఇతరులకు అందరికి మంచిని ఉపదేశించేవారు. అల్లాహ్ తాలాపై చాలా గట్టి నమ్మకం ఉండేది. అల్లాహ్ తాలా ఇష్టపై చాలా రాజి పడేవారని అందరు వ్రాసిరి. అల్లాహ్ తాలా వారి స్థాయిని అంతస్తులను పెంచుగాకా! వారి పిల్లలు, వారి కుమార్తేలు కూడ వారి పుణ్యములను కొనసాగించువారగుదురు గాకా!.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz